VISALAANDHRA, VIJAYAWADA - 4. Phone 376

Regd No. H-203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 222 | విజయవాడ • 28-10-1964 బుధవారం | 4 పేజీలు 7 పై

విశాలాంధ్ర
నవంబరు 1 నుండి చందా వివరాలు

	పోస్టు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15:50	17·00
మూడు మాసాలు	7.75	8.50
ఒక మాసం	2:65	2:90

Public Relations.

మీకిష్టమైన నూనెలోనూ నూనెలోనూ వేసుకోండి
కాష్మీర్-కుసుం
కేశములను పెరిగించును అకాలనరనుమానమును.
చిరుమ ఉపద్రవములకు సౌంటులక్స్ చిరుమ అపాయములకు
"కాష్మీర్" కుసుమ తైలమునకు ఉదువర్తులు సువాసనలు ఉభయ పక్షపాతులకు
నంజుకూడు వంధ్యపాడి ఉ అపూర్వ ఔషధములు • •
మీ స్వాధీనులుగా నుండుటకు మీ కిష్టమేనా ?

ప్రభుత్వ రంగంలో వినిమయ వస్తూత్పత్తి పరిశ్రమల స్థాపన

అవసరమని జాతీయాభివృద్ధి మండలి సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రధాని శాస్త్రి ప్రసంగం

సింహళంలోని భారతీయుల సమస్య

పరిష్కరింపబడగలదని అభిజ్ఞుల ఆశాభావం

న్యూఢిల్లీ, అక్టోబరు 28

సింహళంలోని భారతీయుల సమస్యపై ఒక అంగీకారానికి భారత-సింహళ దేశాలు రావటానికి అవకాశమున్నదనే ఆశాభావం నేటిదర్బార్ ద్వారా వెల్లడౌతున్నది.

నేటి ఉదయం మంత్రుల స్థాయిలో జరిగిన దర్బారు ప్రారంభమైనాయి. భారతదేశం తరపున విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, మద్రాసు రాష్ట్ర మంత్రి శ్రీ ఏ. రామయ్య దర్బారులో పాల్గొన్నారు. సింహళం తరపున ఇల్లంగా రత్నే, పెరిక్స్ బండారనాయకేలు దర్బారులో పాల్గొన్నారు. ఈ సమావేశం 4.5 నిముషాలసేపు జరిగింది.

తర్వాత ఉభయదేశాల అధికారప్రతినిధులు సమావేశమై ఒక గంట దర్బారు జరిపారు.

సింహళ-భారత దేశాల ప్రధానులు రాష్ట్రపతి భవనలో నేటిరాత్రి సమావేశమై దాదాపు 1½ గంటలసేపు దర్బారు జరిపారు. ఈ సమావేశానికి ముందుగా ఉభయ దేశాల ప్రతినిధివర్గాలలోని మంత్రులు అరగంటసేపు దర్బారు జరిపారు. సిరిమావో బండారనాయకేతో దర్బారు ప్రారంభించేముందు 20 నిమిషాలసేపు ప్రధాని శాస్త్రి భారత ప్రతినిధివర్గంతో సంప్రతింపులు జరిపారు.

నేటి సాయంత్రం ఇప్పటివరకు దర్బారులో సాధింపబడిన అభివృద్ధిని మంత్రివర్గ సభ్యులు అత్యవసర సమావేశంలో సమీక్షించారు. రాత్రి ప్రతిపాదనలో భారతదేశం తీసుకోబోయే దర్శనపైన తన సహచరులు అభిప్రాయాలను శాస్త్రి గైకొన్నట్లు తెలుస్తుంది.

సింహళంలోని భారతీయుల సమస్యపై కాలంనుండి ఉభయదేశాల మధ్యగల విభేదాలను ఈ శిఖరాగ్ర సమావేశం దాలవరకు తగ్గించిందని విశ్వాసనీయ వర్గాలద్వారా తెలుస్తుంది. అయితే ఒక అంగీకారానికి ఒచ్చేముందు ఇంకొన్ని విషయాలను పరిష్కరించుకోవలసి వుందని తెలుస్తుంది.

శనివారం ప్రారంభమైన ఈ దర్బారులో పరిగణింపదగిన అభివృద్ధి మొదట్లో వ్యక్తం కావప్పటికీ, నేటిరాత్రి ఉభయదేశాల ప్రధాన మంత్రులమధ్య జరిగిన దర్బారు ఆశాజనకంగా కన్పడుతున్నాయి. సింహళంలోని భారతీయుల సంఖ్య 9,71,000 అని వెల్లడైంది.

ఉభయ దేశాల మధ్య మంత్రుల స్థాయిలో రేపు ఉదయం దర్బారు జరిగిన అనంతరం ప్రధాని లిద్దరి మధ్య రేపు మధ్యాహ్నం కూడా దర్బారు జరుగుతాయి.

చివరి పాలిగా ఉభయదేశాల ప్రతినిధి వర్గాలు రేపు తిరిగి దర్బారు కొనసాగిస్తాయి.

సింహళ ప్రధాని సిరిమావో బండారనాయకే ఢిల్లీనుండి బుధవారం ఉదయం స్వదేశానికి తిరిగి వెళ్ళనున్నారు.

శాశ్వత పరిష్కారం కనుగొనగలమని సిరిమావో ఆశాభావం

న్యూఢిల్లీ, అక్టోబరు 28

సింహళ భారతీయుల పౌరసత్వ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని ఢిల్లీలో జరిపే సంప్రదింపుల ద్వారా సాధింపగలమనే ఆశాభావాన్ని సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే వ్యక్తం చేశారు.

భారత-సింహళ మైత్రీ సంఘం ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో నేటి సాయంత్రం ఆమె ప్రసంగిస్తూ ఎల్లుండి తాము స్వదేశానికి వెళ్ళేలోపునే ఈ పరిష్కారాన్ని సాధింపగలమనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

తమ ప్రస్తుత కర్తవ్యం జయప్రదంగా ముగిసినట్లయితే కళాద్వారా తరదనే ఉభయదేశాల మధ్యనున్న స్నేహం విజయైనదనే విషయాన్ని లోకానికి దాటగలమని ఆమె అన్నారు.

"ఈ సమస్యను పరిష్కరించాలని మా పలనే భారతప్రధాని శాస్త్రిగారు ఆతురత పడుతున్నారు" అని ఆమె అన్నారు.

ఈసమావేశానికి కేంద్ర పెట్రోలియం మంత్రి ప్రొఫెసర్ కబీర్ అధ్యక్షత వహించారు.

విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, పరిశ్రమలు, సప్లయ్ మంత్రి శ్రీ దాసప్ప ప్రభృతులు కూడ ఈ సమావేశానికి హాజరయ్యారు.

శ్రీమతి సిరిమావో తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"సింహళ ప్రజల దాల అందోళన చెందుతున్నారు. ఎందుచేతనంటే ఆ పౌరసత్వ సమస్య వారిని అర్థికంగాను, తదితర విధాలుగాను బాధిస్తున్నది. అణ్వస్త్రాలతో యుద్ధం చేయవలసి వచ్చినా, సాంప్రదాయక ఆయుధాలతో పోరాడవలసి వచ్చినా మేము వెనకంజ వేయము. కాని అణుసాంకేతిక విషయ పరిజ్ఞానంలో మేము ఎంతవెనకబడివున్నామో, ఎదిరివద్ద ఎన్ని అణ్వస్త్రాలు నిలవవున్నాయో ఓహూడు చూడండి."

చైనా-అమెరికా సంబంధాలను గురించి చెప్తూ చెన్ యీ ఇల్లా అన్నారు.

"అమెరికా మమ్మల్ని తొక్కెయ్యాలని చూస్తూంది. ప్రపంచ మందంతటా అమెరికా నైతిక శేంద్రాయాన్నాయి. 400 మాత్రమేనని వారంటున్నారు. కాని నాలుగు వేల వరకూ వుంటాయి. అమెరికా తన శేంద్రాలను పదులుకు పోతే ప్రపంచాలు, ముఖ్యంగా ఆగ్నేయాసియాలో ఎంతో నుకసపడతాయి. కాని పుష సంహరించుకోదు.

"ప్రాన్సు కోరిపడ్డేమీ ఆగ్నేయాసియా సమస్యలపై సహకారం జరపాలంటున్నాం. ప్రాన్సుకి దాల తెలిసైన ఆలోచన."

చైనా విషయంలో కృశ్చేవ్ ప్రదర్శించిన అతి జాతీయ దురహంకారమే ఆయన పతనానికి మూలం అని చెప్తూ చెన్ యీ "పసుపు నదుల తీరం ప్రమాదం" గురించి చెప్పే మాటలు పట్టి బాధకం అన్నారు.

సుస్లోవ్‌కు అస్వస్థత? మాస్కోలో ధ్రువపడనివార్త

మాస్కో, అక్టోబరు 28

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ ప్రముఖనాయకులలో ఒకరైన మైఖేల్ సుస్లోవ్ అస్వస్థులై ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలుస్తున్నది.

మూత్రపిండ సంబంధమైన వ్యాధితో ఆయన బాధపడుతున్నారని, కడయావస్థకూడా తరగబెట్టిందని ఇక్కడ ధృవపడిన వార్తలవల్ల తెలియవస్తున్నది.

చైనాకు ఐరాసలో సభ్యత్వం ఇవ్వాలి

జాంబియా అధ్యక్షుని ఉద్ఘాటన

లుసాకా, అక్టోబరు 28

జాంబియా అధ్యక్షుడు కెన్నెత్ కౌండా చైనా ప్రభుత్వం అణుబాంబు పరీక్ష జరిపినందుకు ప్రగాఢ విచారం తెలుపుతూ చైనాను ఐరాసలోకి తీసుకొనాలని కోరాడు.

శనివారం నాడు జాంబియా స్వాతంత్ర్యం ప్రకటింపబడిన తర్వాత ఆయన తన విదేశాంగ విధానాన్ని వివరిస్తూ చేసిన మొదటి వుపన్యాసం యిదే. దానిలో ఐరాసనూ, కామన్వెల్తునూ "నేడు శాంతిని కాపాడుతున్న రెండు పెద్ద సంస్థలుగా వర్ణించాడు. ఆయన ఇంకా ఇల్లా అన్నాడు:

"సామ్రాజ్యవాదదేశాలు ఆఫ్రికానూ, ప్రపంచంలోని ఇతర భాగాలనూ వశీకరించుకొన్నాయి. అదే నేడు హుందాగా సామ్రాజ్యతత్వాన్ని వక్కాణించి పెద్ద తమక్రింద వున్న ప్రజలకు స్వాతంత్ర్యం తెచ్చాయి.

"సామ్రాజ్యవాదతత్వం వానిది మాత్రమే కాదు. అల్లాంటి వానిని ఖండిస్తూ పెద్దగా గర్జించే వారే కొందరు నయావలసవాద సామ్రాజ్యవాద దురాశల్ని పెంచుకొంటున్నారు.

"కొత్తగా సంపాదనకు పూనుకొన్న తూర్పుదేశీయులకు ఆఫ్రికా ఒక విహారభూమి అయింది."

కమ్యూనిస్టుపార్టీ నిధికి రాజమండ్రి కార్మికుల కృషి

రాజమండ్రి, అక్టోబరు 25

రాజమండ్రి, పట్టణ కమ్యూనిస్టుపార్టీ పిలుపునందుకొని రాజమండ్రి జిల్లా లేబరు యూనియన్ వారు మనిషికి ఒక్కింటికి రూపాయి చొప్పున పార్టీ నిధికి ఇవ్వడానికి తీర్మానించారు. పోటీదారి వసూలు చేస్తున్నారు.

పట్టణంలో వివిధ జిల్లులో ఒకటైన కూరగాయల మార్కెట్ సెక్షన్ జిల్లు 176 రూపాయలు వసూలుచేసి నిన్నటి రోజు పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శికి ఆ డబ్బు అందచేస్తూ ప్రథమకానుకగా ప్రకటించారు. (వి.వి)

బ్రిటన్ ఆర్థిక దుస్థితి

లండన్, అక్టోబరు 28

ఈ సంవత్సరారంభం నుంచి బ్రిటన్ ఇతర దేశాలిచ్చే అప్పులపై ఆధారపడి, బ్రతుకుతున్నదని ఇది ఎక్కువకాలం కొనసాగదు కల్లలని ప్రధాని హెరాల్డ్ విల్సన్ పెరిలిజన్ ప్రసంగంలో నేడు తమ దేశప్రజలను హెచ్చరించారు.

ఇతర దేశాలవద్ద పుచ్చుకొనే అప్పులు సహాయంతో బ్రిటన్ వెంటనే తన ఆర్థిక స్థితి గడులను తక్కువ కక్కుకోవాలని, దిగుమతులపై తన ప్రభుత్వం విధిస్తున్న సర్చార్జీని పారిశ్రామికాధినాయకులు తమకు ప్రభుత్వం కల్పిస్తున్న రక్షణ తర్వగా ఆర్థం చేసుకొని ప్రయోజనకారులు కారాదని ఆయన హెచ్చరించారు.

వచ్చే క్రిస్తు కంటే ఇప్పుడు బ్రిటన్ 120 కోట్ల పౌండ్ల పారిశ్రామిక సరుకులను అధికంగా ఎగుమతి చేసుకొంటున్నదని, యీ స్థితి ఇలా కొనసాగడానికి వీల్లేదని, పారిశ్రామిక వడకులలో దాలా బ్రిటన్‌లోనే ఉత్పత్తి చేయాలని ఆయన సూచించారు.

విద్యుచ్ఛక్తి కార్మికుల సామూహిక నిరాహారదీక్ష

విజయవాడ ప్రాంతీయ సర్వసభ్య సమావేశ నిర్ణయం

విజయవాడ, అక్టోబరు 27

విజయవాడ ప్రాంతీయ విద్యుచ్ఛక్తి కార్మికులు తమ కోర్కెల సాధనకోసం నవంబరు 18 వ తేదీనుండి మూడు రోజుల్లో లుంబినీ, దివీజనల్ ఇంజనీర్ల కార్యాలయాలముందు సామూహిక నిరాహారదీక్ష ప్రారంభించాలని నిర్ణయించారు.

విజయవాడ విద్యుచ్ఛక్తి కార్మికుల యీ ప్రాంతీయ సర్వసభ్య సమావేశం ఆంధ్ర ప్రాంతీయల్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. యల్. నరసింహం గారి అధ్యక్షతన జరిగింది.

రాష్ట్ర యస్. టి. వో. లకు సుంకాలు చేసిన 5 రూపాయల తాత్కాలిక భృతికి బదులు 3 రూపాయలు మాత్రమే తమకిస్తున్నందుకు గత సర్వాయం సమ్మె నిలువుదల సందర్భంలో ముఖ్యమంత్రి ఇచ్చినవాగ్దానాలు అమలుజరుపనందుకు నిరసనగా నేడు ఆందోళన తల పెట్టారు.

కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరిజిల్లాల్లో యూనియన్ కార్యకలాపాలను సమన్వయపరిచేందుకు విజయవాడలో ఒక ప్రాంతీయ కార్యాలయం యేర్పాటు చేయాలని కూడా ఒక తీర్మానం ఆమోదించారు.

ఈజిప్టు దిగుమతి వ్యాపారం జాతీయం

కైరో, అక్టోబరు 28

ఐక్య అరబ్ రిపబ్లిక్ విదేశాల నుంచి సరుకుల దిగుమతులకై ప్రైవేటు కంపెనీలకు ఇచ్చిన పర్మిట్లను రద్దుపరచింది. ఇక ముందు నుంచి ప్రభుత్వమే దిగుమతి వ్యాపారాన్నంతనూ సాగిస్తుంది.

ప్రధాని అలీసాబ్రీ అధ్యక్షతన ప్రణాళికా సంఘం ఈ నిర్ణయాన్ని తీసుకొంది. దీనితోపాటు 'హోర్డు కరెన్సీ' వినియోగంలో మాతన పద్ధతులను మరి మూడునెలలో ప్రవేశ పెట్టడానికి కూడ నిర్ణయం తీసుకొన్నారు.

ఇంతకుముందే ప్రభుత్వం దేశ విదేశాలలో ఆస్తులు తగ్గించేలందుకు నిర్ణయించి చేసింది. విదేశాలలోవున్న అనేక ఆఫీసులను మూసివేసి, అక్కడి వుద్యోగుల్ని రప్పించివేయడానికై నిర్ణయించబడింది.

దక్షిణ వియత్నాం నూతనాధ్యక్షుడు

సైగాన్, అక్టోబరు 28

దక్షిణ వియత్నామ్ నూతనాధ్యక్షుడు ఫాన్ ఖాక్ సూ నేడు అధికారంస్వీకరించాడు. నూతన ప్రభుత్వం ఏర్పడేవరకూ ఎత్తివేసిన వ్యవహారాలను నిర్వహించవలసిందిగా మేజర్ జనరల్ నుగుయెన్‌ఖాన్‌నుకోరాడు.

సూ వయస్సు 61 సంవత్సరాలు.

మరొక కాంగో నగరం విముక్తి సేనల వశం

లియోపోల్డ్‌విల్లే, అక్టోబరు 27

తూర్పు కాంగోలో ఉత్తరకివు రాష్ట్రంలోని బుటెంబోనగరం కాంగో విముక్తి సేనల వశమయిందని పోంటే ప్రభుత్వవర్గాలు ఒప్పుకొంటున్నాయి. కివు రాష్ట్ర రాజధాని అయిన బుకావు నగరాన్ని విముక్తం చేయడానికి విప్లవ సైన్యాలు ఈ రంగంలో పెద్ద ఎత్తున సమీకృతమవుతున్నాయని పరిశీలకులు అంటున్నారు.

కీలక నగరానికి దక్షిణంగా వున్న సాంబానే రైలుజంక్షనని విముక్తి సేనలనుండి తమ సేనలు తిరిగి వశం చేసుకున్నాయని ప్రభుత్వవర్గాలవారు చెప్పుకొంటున్నారు.

అధిక ధరలకు ఆహార ధాన్యాలను అమ్మేవారికి కఠిన శిక్షలు

రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 28

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే ఎక్కువ ధరలకు ఆహార ధాన్యాలను అమ్మే వర్తకులను అక్కడికక్కడే విచారించి శిక్షించాలని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. దొంగవర్తకులపట్ల అచ్చితంగాను కఠినంగాను వ్యవహరించాలని ఆయన రాష్ట్రప్రభుత్వాలను కోరారు. సత్వర విచారణకై అదనపు మేజస్ట్రేట్లను నియమించాలని అన్నారు.

"వర్తకులు ప్రభుత్వంతో సహకరించడానికి సిద్ధంగా లేరనే నిర్ధారణకు నేను వచ్చాను వారు పూర్తి స్వేచ్ఛ కోరుకున్నారు. ఆహార ధాన్యాల సమన్వయను వారిచేతుల్లో పెడితే, వారు సక్రమంగా వ్యవహరించరని తేలింది. అందుచే రేషనింగ్, కంట్రోళ్లు గురించి ఆలోచించవలసి వస్తూంది" అని ఆయన అన్నారు.

కలకత్తా, బొంబాయివంటి పెద్ద నగరాలలో చట్టబద్ధ రేషనింగ్, లక్షజనాభా, ఆపైబడిన పట్టణాలలో అనధికార రేషనింగ్ ప్రవేశపెట్టాలని అయన అన్నారు.

శ్రీ శాస్త్రి తమ ప్రసంగంలో ఇలా అన్నారు:

"అక్రమ వర్తకులకు దిగే వర్తకులను కఠినంగాను, శీఘ్రంగాను విచారించి శిక్షించాలని ప్రతిజిల్లాలోను మరొక జ్యూడీషియల్ మెజస్ట్రేట్ ఉండాలి. వారికి ప్రత్యేకాధికారాలుండాలి. వారు ఈ కేసులను ఆరోజున లేక రెండు రోజులలోపున శిక్షణ విధించాలి. సాక్ష్యాలు సంవత్సరాల పేదుకో అంతకుమించి పాడిగిందడానికి వీలులేదు, తూచేవంగా శేల్చకపోతే రేషనింగ్, కంట్రోళ్ళు పరకం విజయం పొందదు.

అప్పటికప్పుడే జరిగే ఊహివారణలో పెద్ద మొత్తాలలో జరిమానాలను విధించాలి. వారి లైసెన్సులను రద్దుచేయాలి.

అన్ని దుకాణాలకు లైసెన్సులు యివ్వాలి. నిర్ణీత ధరలను వారు తిండి, గింజలను అమ్మేటట్టు చూడాలి.

వర్తకులు సహకరించడానికి తయారుగా లేరని నిర్ధారణ అయితే, గనుక ఈ దర్యదు తీసుకోక తప్పదు. వారు పూర్తి స్వేచ్ఛ కావాలని కోరుతున్నారు. ఒక వేళ ఈ ఆహార సమస్యనువారి చేతుల్లోనే ఉంచితే వారు దానిని సక్రమంగా నిర్వహించడానికి సిద్ధంగాలేరు. అందుచే మనం రేషనింగ్ ప్రవేశ పెట్టడానికి నిర్ణయిస్తే, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి అవసరమైన అన్ని అచ్చితమైన దర్యలకు అదే సమయంలో తీసుకోవాలి.

నేను సర్వసాధారణంగా కంట్రోళ్ళకు విధి నిషేధాలకు వ్యతిరేకుణ్ణి, గత పారి ముఖ్యమంత్రుల సమావేశం జరిగినప్పటి నుండి ఆహార పరిస్థితిని క్రమబద్ధంచేసే నిర్ణీకరించడానికి సీలుచుకుదేమోనని నేను చూశాను. కాని ఇది జరగలేదు. అందుచేత ప్రస్తుత పరిస్థితి పరిశీలించి, తదివ్యత్తు కార్యక్రమాన్ని నిర్ణయించుకోవలసిన అవసరం ఏర్పడింది. కంట్రోళ్ల అవసరితికి దారితీసే మాట వాస్తవమే. కాని తక్కువ సమయంలో జరిగే విషయం ఏమిటో చూడాలి.

కలకత్తా అనుభవంచూస్తే మనకు ఆశాజనకంగా ఉంది. కలకత్తా పరిస్థితి ఒకప్పుడు చాలా అధ్వాన్నంగా ఉండేది. అందుచేత యించుమించు అక్కడ పూర్తిరేషనింగ్ ప్రవేశపెట్టడానికి ముఖ్యమంత్రి నిర్ణయించుకున్నారు. ఇందువలన అక్కడ పరిస్థితి బాగుపడిందని, విన్నాను.

ఆహార ధాన్యాల పంపకం బాధ్యతను ప్రభుత్వం ఒక వ్యాపారి చేతుల్లో తడువాత దానిని విజయవంతం చేయాలి.

కలకత్తా, బొంబాయి నగరాలకు తప్పక కంట్రోలు, రేషనింగ్ ఉండాలి.

కలకత్తాలో పూర్తి రేషనింగ్ ఉంది.

(మిగతా 8వ పేజీలో)

చట్టబద్ధ ఆహార రేషనింగ్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సుముఖత

న్యూఢిల్లీ, అక్టోబరు 28

ప్రధాన నగరాలలో అవసరమైన చట్టబద్ధమైన ఆహార రేషనింగ్‌ను ప్రవేశపెట్టడానికి కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సుముఖంగా వుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజగోపాలన్ నేడిక్కడ పత్రికలవారికి తెలియజేశారు. గుంటూరులో జరిగే ఎ. ఐ. సి. సి. సమావేశంలో ఆహారపరిస్థితిపై జరిగే అధికార తీర్మానంలో వర్కింగ్ కమిటీ అభిప్రాయాలను చేర్చడం జరుగుతుందని ఆయన అన్నారు.

అణ్వస్త్ర నిర్మూలనకే అణుబాంబు పరీక్షలు

మార్షల్ చెన్ యీ వితండవాదం

పారిస్, అక్టోబరు 28

అణుబాంబులపై గుత్తాధిపత్యాన్ని రద్దు పరచి, వాని నిర్మూలనకు తోడ్పడేందుకే చైనా అణుబాంబు పరీక్ష జరిపిందని చైనా ఉపప్రధాని, విదేశాంగమంత్రి అయిన మార్షల్ చెన్-యీ చెప్పినట్లు 'లే ఎక్స్‌ప్రెస్' పత్రిక నేడు ప్రకటించింది.

జూలీ రాయ్ కిచ్చిన ఈ ఇంటర్వ్యూలో చెన్ యీ ఇంకా ఇల్లా అన్నారు.

"అణుబాంబుకు పెద్దప్రాముఖ్యం లేదని అనుకొన్నాం. ఇంకాఅనుకొంటున్నాం.

"70 కోట్లమంది ప్రజలకు సోవరిజాన్ని నిర్మించడమూ, శాంతిస్థాపన అనే ఆశయాలకు అనుగుణంగా చైనా తన విధానాన్ని రూపొందించుకొంటుంది. కాని అణ్వస్త్రాలను కూర్చుకొనేటందుకు గాదు, మానవుడు అణుబాంబులను చేస్తాడుగాని, అణుబాంబులు మానవుణ్ణి సృష్టించవు. మానవుడికే ఎప్పుడూ ప్రాధాన్యత. కనుక అరడే అణుబాంబుల్ని నిర్మూలిస్తాడు."

అమెరికాతో యుద్ధాపకాశాల్ని గురించి ప్రశ్నించగా చెన్ యీ ఈ విధంగా అన్నారు:

"అణుబాంబుల సంపాదించే హక్కుమాకుంది. మేంవదులుకోము, మాకు భయం లేదు, అన్యాయ యుద్ధాల్ని వ్యతిరేకిస్తున్నాం. శాంతి కావాలంటున్నాం, అలాగని న్యాయపైన యుద్ధంలో పాల్గొనేటందుకు వెనుతియ్యం. అణ్వస్త్రాలతో యుద్ధం చేయవలసి వచ్చినా, సాంప్రదాయక ఆయుధాలతో పోరాడవలసి వచ్చినా మేము వెనకంజ వేయము. కాని అణుసాంకేతిక విషయ పరిజ్ఞానంలో మేము ఎంతవెనకబడివున్నామో, ఎదిరివద్ద ఎన్ని అణ్వస్త్రాలు నిలవవున్నాయో ఓహూడు చూడండి."

చైనా అణు బలంపై అమెరికా ఆదుర్దా

న్యూయార్క్, అక్టోబరు 28

చైనా యొక్క అణు బలాన్ని, దానివలన ఆసియాకు గల ప్రమాదాన్ని అమెరికన్ రాష్ట్రపతులూ, సైన్యాధికారులూ హెచ్చుస్థాయిలో

(మిగతా 6 వ పేజీలో)

కేంద్ర ప్రభుత్వోద్యోగుల ప్రదర్శనలు :

ప్రజల ప్రాణాలతో చెలగాటం తగదు

దొంగనిల్వదారులకు శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి హెచ్చరిక

గుంతకల్లు, అక్టోబరు 28

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే తీవ్ర పరిణామాలు తప్పవని శాసన సభ్యులు శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి ఇక్కడ కేంద్ర ప్రభుత్వోద్యోగుల నిరసన దినోత్సవ సందర్భంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ దొంగనిల్వదార్లను తీవ్రంగా హెచ్చరించారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య, అఖిలభారత రైల్వే పనివారి ఫెడరేషన్, తదితర కేంద్ర కార్మిక సంస్థలు ఏటేటా పనివారింది నేడిక్కడ నిరసన దినోత్సవాన్ని జరిపారు.

ఈ నిరసన ప్రదర్శనలకు వన్నాహాలు జరపడానికి ఈనెల, 9వ తేదీన గుంతకల్లులోని పోస్టల్ పెడ్రిగాన్ యూనియన్, దక్షిణరైల్వే ఎంప్లాయీస్ యూనియన్, పదరన్ రైల్వేమజ్దూర్ యూనియన్, ఆంధ్రాఎలక్ట్రికల్ ఎంప్లాయీస్ యూనియన్, గుంతకల్ జోన్ ఎంప్లాయీస్ యూనియన్లు సమావేశమై ఈ ప్రదర్శనాలు జరపడానికి నిశ్చయించాయి.

నిరసన దినోత్సవ సందర్భంలో ఉద్యోగులందరూ నల్లబ్యాడ్జీలు ధరించారు. "ఆహార ధాన్యాల దొంగ నిల్వదార్లను తీవ్రశిక్షణ నిలదీయడం క్రిందకు కిందాలి. బ్యాంకులను జాతీయం చేయాలి. దొంగతనాన్నను వెలికి తీయాలి. తక్షణమే పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ షాపులను తెరిపించాలి. కడుపుకొట్టాన్ని తాత్కాలికంగా పెంచాలి. సోషలిజం జిందాబాద్" అంటూ నినాదాలు ఇస్తూ బ్యానర్లు ధరించి, వీధులలో గొప్ప ప్రదర్శన జరిపారు.

బహిరంగ సభ

ప్రదర్శనల అనంతరం బస్టాండ్‌లో బహిరంగసభ జరిగింది. బహిరంగసభకు పైక్ వర్క్షన్ ఇవ్వడానికి పోలీసులు నిరాకరించడం మూలంగా ఎలాంటి ప్రదర్శనా జరగనప్పటికీ బహిరంగసభలో దాదాపు

(మిగతా 8వ పేజీలో)

మాస్కోకి సోవన్నా ఫౌమా పయనం

మాస్కో, అక్టోబరు 27

లావోస్ ప్రధాని సోవన్నఫౌమా ఈవేళ పారిస్ నుండి మాస్కో వస్తున్నారు. అక్కడ ఒక రోజు ఉండి స్వదేశం వెళ్తారు.

సోవియట్ నాయకులతో ఆయన చర్చలు జరుపుతారా అన్న ప్రశ్నకు లావోస్ రాయబార కార్యాలయవారేమీ జవాబు చెప్పలేదు. అయితే లావోస్ సమస్యపట్ల సోవియట్ నాయకుల వైఖరిని తెలుసుకోడానికి ఆయన తప్పకుండా ప్రయత్నిస్తారని పరిశీలకులు భావిస్తున్నారు.

ఐక్యఅరబ్బు వార్తాసంస్థ

కైరో, అక్టోబరు 28

అరబ్బు వార్తాసంస్థలన్నీ కలిసి "అరబ్బు వార్తల యూనియన్"ని ఏర్పాటు చేసుకోడానికి నిశ్చయించాయని పశ్చిమసీరియా వార్తా సంస్థ డైరక్టర్ జనరల్ ఇబ్రహీం ఇమామ్ తెలిపారు.

"సమష్టి అరబ్బు వార్తాసంస్థను ఏర్పాటు చేసుకోవడం ఈ పథకంలో భాగం. దీని ప్రధాన కార్యస్థానం కైరోలో వుంటుంది.

యూథాంట్ పై దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వ నిందలు

ఐక్యరాజ్య సమితి, అక్టోబరు 28

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి రాజకీయ విద్వేషాన్ని తమ ప్రభుత్వంపట్ల ప్రదర్శిస్తున్నారని ద. ఆఫ్రికా ప్రభుత్వ ప్రతినిధి నేడు విమర్శించారు. దక్షిణాఫ్రికా రాజకీయ నాయకులు ముగ్గురికి విధింపబడిన మరణ శిక్షను రద్దుచేయాలని బ్రాపలో వివిధ సంస్థలు, వ్యక్తులు అభిప్రాయానికి లొంగిపోయి యూథాంట్ రాజకీయ అవకాశవాద తత్వాన్ని ప్రదర్శించాడని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

ఈ ముగ్గురు దక్షిణాఫ్రికా రాజకీయ నాయకులకు మార్చి మాసంలో ప్రభుత్వం మరణదండన విధించింది. వారు చేసుకొన్న అప్పీలును ప్రభుత్వం తిరస్కరించింది.

దుర్గాపూర్ సమీపంలో ప్రమాదం

తొమ్మిదిమంది పనివారి మరణం

దుర్గాపూర్, అక్టోబరు 28

దుర్గాపూర్ సమీపంలో జగీపోర్ కొండలో ఒక రైల్వే సొరంగం తవ్వుతుండగా పెళ్ళ విరిగినప్రమాదంవల్ల నలుగురు మగ కార్మికులూ, అయిదుగురు స్త్రీ కార్మికులూ చనిపోయారు. ఈ ప్రమాదం 21 వ జరిగింది.

విశాలాంధ్ర

ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ నిర్వహిస్తూన్న అంతర్జాతీయ కార్మికవర్గ నాయకత్వ పాత్ర

మాస్కో, బెర్లిన్ గోష్ఠులలో వ్యక్తమైన నూతన భావాల ప్రాధాన్యం

ప్రపంచ పరిణామాలపై సోషలిస్టు శిబిర మీనాడు ప్రసరింప చేస్తున్న నిర్మాణాత్మకమైన ప్రభావం, ప్రపంచ రంగంలో కార్మికవర్గం నిర్వహించే సారధ్య పాత్ర విశిష్ట రూపంగా బెర్లిన్, మాస్కో గోష్ఠులలో పలువురు వక్తలు పక్కాగుర్తించారు.

ఇటీవల బెర్లిన్‌లోనూ, మాస్కోలోనూ జరిగిన గోష్ఠులలో ప్రపంచ ప్రసిద్ధులైన కమ్యూనిస్టు నాయకులు, మార్క్సిస్టు సిద్ధాంత వేత్తలు వర్తమాన సిద్ధాంత సమస్యలపై జరిపిన చర్చల వివరాలను తెలుపుతూ శ్రీ మోహిత్ సేన్ వ్రాసిన వ్యాసంలోని మొదటి భాగాన్ని 'విశాలాంధ్ర'లో ఇంతకు ముందు ప్రకటించాము. ఆ వ్యాసంలో రెండవ భాగాన్ని నేడు ప్రచురిస్తున్నాం - సం]

బెర్లిన్, మాస్కో గోష్ఠులలో ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, మార్క్సిస్టు సిద్ధాంత వేత్తలు సమర్పించిన ప్రధాన వివేచికల్లోను, చేసిన ముఖ్య ప్రసంగాలలోను, జరిపిన చర్చలలోను కొత్తభావాలను కొన్నింటిని వ్యక్తం చేశారు. ఈ కొత్త భావాలను పాధ్యమైనంత సత్యంగా ఎటువర్గీకరణ తోపాటు, సమర్థనాత్మకదృష్టితో సూక్ష్మక్ దృష్టితోను వీటిని పరిశీలించటం ఎంతేని అవసరం.

వర్తమానయుగంలో కార్మికవర్గ నాయకత్వం ఏ రూపంలో వుంటుంది? దీనికి సంబంధించిన కొత్తభావం ఆ గోష్ఠులలో వ్యక్తీకరించబడింది.

పెట్టుబడిదారీ విధానమంతా సోషలిజానికి పరివర్తన చెందే వర్తమానయుగంలో ప్రపంచ పరిణామాల ప్రభావానికి తీర్చిదిద్దబడుతూ ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ నిర్మాణాత్మకమైన పాత్రను రాసుకొని అధికారికంగా నిర్వహిస్తున్నదని 1960 మాస్కో స్టేట్‌మెంటులో సూత్రీకరించాడు. ఈసూత్రీకరణలో గర్భితమై వున్న భావాన్ని ఇప్పుడు మరింత అభివృద్ధి పర్చారు.

ప్రపంచ కార్మికవర్గం పొందించిన మహత్తర చారిత్రక విజయమే ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ అని ఆ స్టేట్‌మెంటులో పదే పదే పక్కాగుర్తించారు. దీనిని మరొక మాటలో చెప్పాలంటే, ప్రపంచ పరిణామాలపై సోషలిస్టు శిబిరం ప్రసరింపజేసే నిర్మాణాత్మకమైన ప్రభావం, ప్రపంచ రంగంలో కార్మికవర్గం నిర్వహిస్తున్న పాత్ర యొక్క ప్రధాన రూపమే తప్ప మరొకటికాదు. అందుచేత, ప్రపంచ పరివర్తన కార్మికవర్గ సారధ్యానికి విశిష్టమైన రూపమే ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ ప్రసరింప చేస్తున్న నిర్మాణాత్మకమైన ప్రభావం అని మనం అర్థం చేసుకోవాలి.

దీనివిబట్టి, వివిధ దేశాలలో విప్లవకర తర్కమాల అవసరంలేదనిగాని, వాటి పాత్రను ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ నిర్వహిస్తుందనిగాని ఎంతమాత్రం అర్థంచేసుకోరాదు. ఇంకా కష్టజీవులు అధికారంలోకి రాని దేశాలలో, శక్తివంతమైన విప్లవ కార్యాచరణ సాగించే మార్గమేమిటి అనేఅంశంపై రెండుగోష్ఠులలోను పాల్గొన్నవారందరు, ఎట్టి మినహాయింపులు లేకుండా గాఢంగా శోధించారు. ఇండియాలో వలే ఇలాంటి దేశాలనుండి వచ్చిన ప్రతినిధులు తమతమ దేశాలలో తమపార్టీలు సాగిస్తున్న పోరాటాలనుగురించి వివరంగా వివేచించారు. ప్రపంచ విప్లవోద్యమ పురోగమనంలో తమ పార్టీలు ఆ విధంగా తమవంతు కర్తవ్యం పూర్తిచేస్తున్నందుకు తాము గర్వపడుతున్నామని వారు తెలియజేశారు.

ప్రధానమైన రెండునిర్ధారణలు

అంతర్జాతీయ కార్మికవర్గ నాయకత్వం అన్న దృక్పథం విషయంలో ప్రధానమైన రెండు నిర్ధారణలు చేయబడ్డాయి. ఒకటి: సోషలిస్టు శిబిరం పొందించే విజయాలకు, పెట్టుబడిదారీ దేశాలలోను, అలాగే వలసదేశాలలోను, కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలోను కష్టజీవులు సాగించే పోరాటాలకు సర్వ అభివృద్ధికరమైన సమిహిత సంబంధం కలదు. ఈ సంబంధాన్ని చెడగొట్టడానికిగాని, విచ్ఛిన్న పర్చడానికి గాని జరిపే ప్రయత్నం హానికరం మైనది మాత్రమేకాక, దారుణమైనవర్గ కూడా అవుతుంది.

రెండవ నిర్ధారణ మరింత సాహసంతో, సృజనాత్మకంగా చేయబడినట్టిది.

అది అర్థికంగాను, రాజకీయంగాను వెనుకబడి వున్న దేశాలకు, కార్మికవర్గం అంతగా అభివృద్ధి చెందని దేశాలకు సంబంధించినట్టిది. ఇలాంటి దేశాలు జాతీయ ప్రజాస్వామిక విప్లవాన్ని పూర్తిచేసి, పెట్టుబడిదారేతర మార్గంలో, సోషలిస్టు పరివర్తన రూపం చేబట్టి ముందుకు పోవడం సాధ్యమని ఇంతకు ముందే అంగీకరించబడింది. ఈ భావాన్ని, ఇటీవల సంభవించిన పరిణామాల దృష్ట్యా, మరింత

శ్రీ మోహిత్ సేన్

పెంపొందించారు. ఈ కొత్తతరహా అభివృద్ధి పథం గురించి మరింత స్పష్టపర్చారు.

ఇలాంటి దేశాలలోకి, సోషలిస్టు పరివర్తన అతరగలో జరిగిపోయినప్పుడు.

ఈ విధంగా, వర్తమాన యుగంలో సోషలిస్టు పరివర్తన అత్యంత భిన్న రూపాలలో సాగుతున్నది. చివరకు వర్గఅంశంలో సైతం తేడాలు తప్పవని తేలుతున్నది. ప్రపంచ సోషలిస్టువ్యవస్థ ఉనికిపల్లను, శక్తివల్లను ఇదంతా సాధ్యమవుతున్నది.

విప్లవకర ప్రజాతంత్ర నాయకత్వం

ఈ సందర్భంలోనే రెండు గోష్ఠులలోను ప్రసంగించిన వక్తలు మరొకకొత్త భావాన్ని వెలిబుచ్చారు. ఈ కొత్త భావాన్ని ముఖ్యంగా భారతదేశంలోని మనం పరిశీలించటం ఎంతేని అవసరం. కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలోని విప్లవకర ప్రజాతంత్ర నాయకత్వానికి సంబంధించిన భావం ఇది. స్థూలంగా చెప్పాలంటే, విప్లవకర ప్రజాస్వామికవాదులు పెటి బూర్జువా మేధావి వర్గం నుంచి వచ్చిన రాజకీయ నాయకులు. సామ్రాజ్యవ్యతిరేక విప్లవంలోని వ్యతిరిక్త పరిణామ సూత్రాన్నిబట్టి, వారు సోషలిస్టు వైపు జరిపి, తీవ్రమైన పెట్టుబడిదారీ వ్యతిరేక వైఖరులను అవలంబించవలసి వస్తున్నది.

ఈ విప్లవకర ప్రజాస్వామికవాదుల సోషలిజం గురించి తమ స్వంత దృక్పథాన్ని, నిర్దిష్టమైన ప్రాపంచిక దృక్పథాన్ని కలిగి వుంటారు.

వీరి దృక్పథాలు, ఎల్లప్పుడు మార్క్సిజం-లెనినిజానికి సంబంధించిన భావాలతో ఏకీభవించక పోవడం కద్దు. అయినా, వారి కార్యక్రమాలు, కార్యాచరణ బట్టితంగా పెట్టుబడిదారీ వ్యతిరేక స్వరూప పూరితమైనవి, కాబట్టి, ఈ రకమైన సోషలిజం, తరహాలను "అభివృద్ధి నిరోధక భాగాంతరం"గాను, "పెటి బూర్జువా ఉపహ ఇతరం"గాను కొట్టి పారవేయడం పొరపాటు అవుతుంది.

నిజానికి, ఈ రకమైన విప్లవకర ప్రజాస్వామికవాదులు అనేక దేశాలలో, కార్మికవర్గ అగ్రగామిదళం తగినంత బలం సంపుటిత శక్తి కలిగివుంది. అధికారం చేజిక్కించుకోగలిగే స్థితిలో వుంటే, ఏ పనులైతే చేస్తుందో అవే పనులను వారూ చేస్తున్నారు. విప్లవకర ప్రజాస్వామిక వాదులు మార్క్సిజం-లెనినిజానికి సంబంధించిన వక్రతిని, వ్యవస్థను పూర్తిగా అంగీకరించవలసి ముందు, వారు "పరివర్తనాత్మక" సోషలిజం అనే పదాన్నైనను వాడవలసి వుంటుందని లెనిన్ చెప్పిన సూత్రం గమనార్హమని అనేకమంది వక్తలు ఉద్ఘాటించారు.

ఈ విప్లవకర ప్రజాస్వామిక వాదుల విషయంలో యావత్తు కమ్యూనిస్టు ఉద్యమం సాహార్దపూరితమైన సహాయకరమైన వైఖరిని అవలంబించి, వారు చేపట్టిన విప్లవ కార్యక్రమం జయప్రదం చేయటంలోను, ప్రపంచంపట్ల జీవితంపట్ల వారు సర్వసమగ్ర విలసిత కాల్పనిక దృక్పథాన్ని క్రమంగా అలవర్చుకొనేటట్టు మారడంలోను తోడ్పడ్డం ఏంతేని అవసరం. వివిధ దేశాలలోని విప్లవకర ప్రజాస్వామిక వాదులయొక్క విశిష్ట సిద్ధాంత రూపాన్ని అర్థంచేసుకోవటం కూడా అవసరం

బెర్లిన్ గోష్ఠిలో పాల్గొన్న అల్జీరియన్ ప్రతినిధి ఈ సందర్భంలో చెప్పిన సంగతి గమనార్హం. అల్జీరియా, మారిషేలలోసోషలిజాన్ని తమ లక్ష్యంగా స్వీకరించిన పాలక పక్షాలు గతితార్కిక భౌతికవాద తత్వశాస్త్రాన్ని తిరస్కరిస్తున్నవని అయన చెప్పాడు. అంతేకాదు. అల్జీరియన్ రాజ్యాంగం ఇస్లామ్‌ను తన అధికార మతంగా ప్రకటిస్తున్నది. అల్జీరియన్ విప్లవం? ఇస్లామ్ నిర్వర్తించిన పాత్రను అయన వివరించాడు. ఇస్లామ్‌ను అల్జీరియా అధికార మతంగా స్వీకరించిన మాత్రాన, అల్జీరియా భౌతికవాదం వైపు సాగిపోవడానికి ఎలాంటి ఆటంకంకలిగి. లేదని అయన పేర్కొన్నాడు. (సశేషం) ('న్యూ ఏజ్' వార పత్రికనుంచి)

మంగళగిరిలో బియ్యానికి ఇబ్బంది

మంగళగిరి, అక్టోబరు 28

మంగళగిరి ప్రాంతంలో ఆహార సమస్య రోజురోజుకు తీవ్రరూపం ధరించుతున్నది.

ప్రభుత్వ నిర్ణీత ధరలపై బియ్యంబుకాణాలకు సరఫరా చెయ్యటంలో సప్లయి ఆఫీసర్లు విఫలు లయ్యారు.

మంగళగిరి 30 వేల జనాభాగల పట్టణం. దీనిచుట్టుప్రక్కల గ్రామాలు కూడ బియ్యం కొరకు మంగళగిరిమీదనే ఆధారపడుతవి. మంగళగిరి జనాభాలో నూటికి తొంభైమంది వ్యవసాయేతర వృత్తులపై ఆధారపడి జీవించే పేదప్రజలు. అందులోనూ అధికభాగం చేనేత ప్రజలు. గ్రామానికి చుట్టు పక్కల గ్రామాలకు కలుపుకొని రోజుకు రెండువందల యాభై బస్తాల బియ్యం అవసరమౌతవి. చుట్టు ప్రక్కల గ్రామాలను మినహాయించి ఒక్క మంగళగిరికే రోజుకు దాదాపు నూటయాభై బస్తాల బియ్యం అవసరం వుంటవి. ఈ మొత్తం బియ్యం స్థానిక సప్లయి అధికారి ఈ ప్రాంతం మిల్లులనుంచి రైతులనుంచి ప్రొక్యూర్‌చేసి యివ్వాలి. ఈ ప్రాంతం రైస్ మిల్లులలో అవసరాలకు సరిపడ ధాన్యం లేదంటున్నారు.

జిల్లా అధికారులేమో మంగళగిరికి కృష్ణా జిల్లాకు దగరలో వున్నది. చుట్టూ మాగాణి వున్నది. కాబట్టి మంగళగిరికి ప్రభుత్వ విభాగం నుండి బియ్యం సప్లయి చెయ్యమను. మీ అవస్థ మీరే పడాలని స్థానికాధికారులకు తెలియ చేశారంటున్నారు. అందువల్ల స్థానికాధికారులు బియ్యం సేకరణలో దుకాణాలకు దారిన్ని బియ్యం సప్లయిచెయ్యటం సాధ్యంకాక ఏదో రకం బియ్యం కొట్లలోవుంటే దాదాపునే దోరణిలో, వరిసేత ఏండిఅయివానపనకొచ్చుతున్న కొడిబియ్యం బియ్యం తెప్పించుతున్నారు. అవి కిలో 62 పైసల రేటు నిర్ణయించారు. ఆ బియ్యం లేమని వర్తకులంటున్నారు. ప్రజలు కొనటానికి యిష్టపడక పోయినా అధికారులకు వట్టటం లేదు. అందువల్ల ప్రజలు బ్లాక్ మార్కెట్లలో రూపాయకు తొమ్మిగిడ్డల చొప్పున బియ్యంకొన వలసివస్తున్నది. బ్లాక్ మార్కెట్లలో కావలసినన్ని బియ్యం దొరుకుతున్నవి. ఆ విషయం సప్లయిఅధికారులను ప్రశ్నించితే ఏదోక పద్ధతిలో బియ్యం గ్రామంలోకి తానట్లయితే ప్రజలకు బియ్యం దొరక్క కష్టపడతారని దారిన్ని చూపి దూదిమాదనట్లు పోవంసిందే నంటున్నాడు.

టి. వి. కాలిబోరియంలో నెలకు 30 బస్తాల బియ్యం కేటాయిస్తారు. కాలిబోరియం కాంట్రాక్టరుకు ఈ బియ్యం కూడ అధికారులు యిస్తుండ్రేకే పోతున్నారు. (వి. వి.)

బ్రిటిషుగయానా ఎన్నికల్లో ఏడు రాజకీయ పార్టీలూ కలిసి మొత్తం రెండువందల అభ్యర్థులను నిలబెడుతున్నారు.

పాకిస్తాన్‌లో కార్మికులపై హత్యాకాండ

హైదరాబాద్ కార్మికవర్గం నిరసన

హైదరాబాద్, అక్టోబరు 26

కూర్చు పాకిస్తాన్‌లో జాట్‌మిల్ కార్మికుల సమ్మె సందర్భంగా జరిగిన హత్యలను నిరసిస్తూ, యీవారం యిక్కడ మహాసభ అసమ్ అలాడ్, మసీదాబాద్ పారిశ్రామిక కేంద్రాలలోని కార్మిక సదిహాలు ఒక సంయుక్త సమావేశంలో తీర్మానించాయి.

ఈ సమావేశంలో ఏ. ఐ. టి. యు. సి కి అనుబంధించిన 12 సంఘాలు పాల్గొన్నవి. సకలకు ప్రాగాటూల్స్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ పార్థసారథి అధ్యక్షత వహించాడు.

మెకానికల్ అండ్ జనరల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ మిరాజ్ నూపీ, రాజేంద్ర నగర్ వ్యవసాయ క్షేత్ర కార్మికుల నాయకుడు శ్రీ యస్. దారిరెడ్డి సభలో ప్రసంగించారు.

మెదక్ జిల్లా సిద్దిపేట తాలూకా పార్టీ మహాసభ

మెదక్, అక్టోబరు 24

మెదక్ జిల్లా సిద్దిపేట తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ అక్టోబరు 18, 19 తేదీల్లో పాల్గూరు గ్రామంలో జరిగింది. జిల్లా కార్యవర్గం తరపున సభకు శ్రీ ఎం. కె. మసుద్దీన్ హాజరయ్యారు. ఈ మహాసభకు వివిధ గ్రామాలనుండి 64 గురు ప్రతినిధులు హాజరయ్యారు. పతాకావిష్కరణ అనంతరం సభ ప్రారంభించబడింది. పరిశీలనకి శ్రీయుతులు కిషోర్‌కుమార్, వి. దార్‌రెడ్డిలు అధ్యక్షత వహించారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం. కిరాజద్దీన్ తాలూకాపార్టీ నివేదికను సమర్పించారు.

తాలూకాలోని అహోరపరిస్థితిని సమీక్షించిన అనంతరం అన్నిగ్రామాలలోనూ చొచ్చుకపోయేలా తెలంగాణాని సరిదిద్దాలి చేయాలి.

21 మంది సభ్యులతో నూతన తాలూకా కమ్యూనిస్టుసమితి ఎన్నుకోబడింది. శ్రీయుతులు యం. కిరాజద్దీన్, బాలకృష్ణా రెడ్డి, వి. దార్‌రెడ్డి, దార్ సిద్దారెడ్డి, కిషోర్ కుమార్, టి. చంద్రయ్య, కె. సురేందర్ రెడ్డి, వి. వెంకటరెడ్డి, యం. రామచంద్ర రెడ్డి గార్లతో కార్యవర్గం ఎన్నుకోబడింది. సమితి కార్యదర్శిగా శ్రీ యం. కిరాజద్దీన్ ఎన్నికయ్యాడు

వర్నాపూర్‌లో జరుగనున్న జిల్లా మహాసభకు 17 మంది ప్రతినిధులు ఎన్నుకోబడ్డారు. వారిలో సిద్దిపేట పంచాయతీసమితి ఎన్నికైన జరిగిన సమావేశంలో రోజుకు 2.84 పాయిలు చొప్పున అదనపు కనుపురత్వం యివ్వాలని గుజరాత్ రాష్ట్ర పారిశ్రామిక ట్రిబ్యునల్ తీర్పు యివ్వాలని సోవియట్ యూనియన్ వాదిస్తున్నది.

ఇది ఆర్థిక సంబంధమైన విషయం కాదని, రాజకీయమైనట్టిదని. కనుక దీని విషయంలో నిర్ణయంచేసే అధికారం సమితి జనరల్ అసెంబ్లీకి మాత్రమే వుంటుందని భారత ప్రతినిధి, ఈ అవసరం అర్థంకాక శ్రీ వి. ఎస్. చక్రవర్తి వాదించాడు.

సమితి ప్రణాళికలోని 19 వ నిబంధన సమితికి చెందిన మామూలు బడ్జెట్‌కుమాత్రమే వర్తిస్తుందని, సమితి పెట్టే ఖర్చుల అప్పులకు ఇది ఎంత మాత్రం వర్తించదని ప్రెంచి ప్రతినిధి వాదించాడు.

వాషింగ్టన్‌లో బ్రిటిష్ విదేశాంగ మంత్రి

వాషింగ్టన్, అక్టోబరు 26

బ్రిటిష్ విదేశాంగ మంత్రి పాట్రిక్ గార్డిన్ వాకర్ నేడు అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్‌తోనూ, ఇతర వున్నతోద్యోగులతోనూ చర్చలు ప్రారంభించారు.

ఉన్న విదేశాంగ మంత్రులు శాస్త్రిబాల్, అవెరిల్ హరిమన్‌లు కూడా చర్చలలో పాల్గొంటున్నారు.

గుజరాత్ జౌళి కార్మికులకు అదనంగా డి. ఏ.

పారిశ్రామికట్రిబ్యునల్ తీర్పు

అహ్మదాబాద్, అక్టోబర్ 27

గుజరాత్ రాష్ట్రంలోని 3 లక్షల మంది జౌళి కార్మికులకు యజమాన్యాలు తమ వేతనవ్యయ సూచిక 73 పాయింట్లకు పైగా పెరిగిన ప్రతి ఒక్క పాయింటుకుగాను రోజుకు 2.84 పాయిలు చొప్పున అదనపు కనుపురత్వం యివ్వాలని గుజరాత్ రాష్ట్ర పారిశ్రామిక ట్రిబ్యునల్ తీర్పు యిచ్చింది.

అహ్మదాబాద్ నగరంలోనూ గుజరాత్ రాష్ట్రం మొత్తంలోనూవున్న 3 లక్షల మంది కార్మికులకు యీ తీర్పు వర్తించగా సవత్సరానికి రు. 1½ కోట్ల మొత్తం కనుపురత్వం అదనంగా లభిస్తుంది.

ఈ తీర్పును యీ సంవత్సరం మార్చి నుండే అమలు జరపాలని కూడా కోర్టు తెలియజేసింది.

దిగుమతులపై సర్చార్జీ: ఎగుమతులపై రిబేటు

బ్రిటన్ ఆర్థిక వ్యవస్థలో స్తబ్దత తొలగించడానికి లేబర్ ప్రభుత్వం ప్రకటించిన పథకం

లండన్, అక్టోబరు 26

బ్రిటన్ ఆర్థిక వ్యవస్థలో ఏర్పడిన స్తబ్దతను తొలగించడానికి లేబర్‌పార్టీ ప్రభుత్వం నేడు 8 అంశాల కార్యక్రమాన్ని ప్రకటించింది. కొన్ని రకాల దిగుమతులపై సర్చార్జీని విధించడం, ఎగుమతులకు రిబేటు యివ్వడం ఇందులోని రెండు ముఖ్యాంశాలు.

బ్రిటిషు కోశాగారాల మంత్రి జేమ్స్ కల్లన్ హాన్ దీనికి సంబంధించిన బడ్జెట్‌ను వచ్చే వారం పార్లమెంటులో ప్రవేశపెడతారు.

కొన్ని రకాల దిగుమతులపై 15 శాతం సర్చార్జీ వసూలు చేస్తారు. ఇది నేటినుంచి అమలులోకి వస్తుంది.

ఆహారపదార్థాలు, ముడిసరుకులు, పొగాకు మినహా, మిగతా దిగుమతులన్నింటిపైన ఈ సర్చార్జీ వసూలు చేస్తారు. పారిశ్రామిక సరుకుల దిగుమతిని నిరుత్సాహపర్చాలని బ్రిటిష్ ప్రభుత్వం నిశ్చయించినట్టు దీనినిబట్టిగ్రహించవచ్చు

దీనికితోడు ఎగుమతులపై రిబేటు నుఇస్తారు. పరోక్షపన్నులలో కొంత తగ్గించడంద్వారా ఈ రిబేటు యివ్వబడుతుంది. దీనివల్ల ఎగుమతులకు ప్రోత్సాహం లభిస్తుంది.

ఈ పథకం అమలు జరిపినందువల్ల, పారిశ్రామిక 7 కోట్ల పౌండు అప్పును ప్రభుత్వం భరించవలసి వస్తుంది. ఎగుమతులకు యిచ్చే రిబేటు మొత్తం ఎగుమతి విలువలో ఒకటి లేక ఒకటిన్నర శాతం వరకు వుంటుందని తెలియవస్తున్నది.

దిగుమతులపై విధించే సర్చార్జీ ప్రభావం

దిగుమతులపై విధించే సర్ చార్జీ, ఉమ్మడి మార్కెట్టు దేశాలనుంచి బ్రిటన్‌కు వస్తున్న దిగుమతులలో 53 శాతం దిగుమతులపైన, అమెరికానుంచి వచ్చేదిగుమతులలో 43 శాతంపైన యూరోపియన్ స్వేచ్ఛావ్యాపార సంస్థ ప్రాంతంనుంచి వచ్చే దిగుమతులలో 38 శాతంపైన, కామన్వెల్త్ దేశాలనుంచి వచ్చే దిగుమతులలో 13 శాతంపైన మిగతా ప్రపంచంనుంచి వచ్చే దిగుమతులలో 13 శాతం పైనపడుతుంది.

లిబరల్ నాయకునికి గృహ నిర్బంధం

దక్షిణాఫ్రికా సూతనదురంతం

ప్రిటోరియా, అక్టోబరు 26

దక్షిణాఫ్రికా ప్రభుత్వం ప్రిటోరియా లిబరల్‌పార్టీ ఉపాధ్యక్షుడు జో స్లోవేకు అయిదేళ్ళపాటు గృహనిర్బంధం విధించింది.

వ్యాపారులను వెనుకవేసుకొస్తూ డి. యం. కె నాయకుని ప్రసంగం

వేలూరు, అక్టోబరు 26

మద్రాసు రాష్ట్ర శాసన సభలో డి.యం.కె. నాయకుడు శ్రీ వి. ఆర్. నెడుంచెళియన్ నిన్న వేలూరులో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రభుత్వం దూర దృష్టి లేని విధానాలను అమలు జరుపుతూ, ఆహార పరిస్థితిని జటిలపరచి, వ్యాపారవర్గాలపై దుమ్మెత్తి పోస్తున్న దని అగ్రహం వ్యక్తం చేశాడు.

గత 17 సంవత్సరాలలో మూడుసంవత్సర ప్రణాళికల కాలంలో కోట్ల కొలది రూపాయలను వ్యవసాయ పథకాలపై ప్రభుత్వం అప్పు పెట్టిందనీ, అయితేనామమాత్రమైన పరిశాలను మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం రాబట్టగల్గిందని విమర్శించాడు. ప్రభుత్వ ధరల నిర్ణాయక విధానం పైపల్యం చెందిందని పైగా ఆ విధానం ధనికులైన లోకు వ్యాపారులకే ఉపయోగ పడిందని అయన అన్నాడు.

ఈ సంవత్సరం పొడవున హిందీ వ్యతిరేక ఆందోళన ఉధృతాన్ని పెద్దపెట్టున నడపాలని నెడుంచెళియన్ అన్నాడు.

గయానాలో భారతీయ వ్యవసాయదారునిహత్య

బ్రిటిష్ పలసశాఖ కార్యదర్శి విచార ప్రకటన

జార్జిటౌన్, అక్టోబరు 26

గతవారం ఒక భారతీయ వ్యవసాయదారుని ఒక బ్రిటిష్ పైనికుడు కాల్చి చంపినందుకు విచారం వెలిబుచ్చుతూ, బ్రిటిష్ పలసశాఖ కార్యదర్శి అంథోని గ్రీన్‌వుడ్ నేడు ఒక తంతి పంపించారని ప్రభుత్వ భవనం నుండి నే డిక్కడ ఒక ప్రకటన వెలువడింది. పిల్లుబిడారేత్ గ్రామానికి చెందిన ప్రధాన బ్రిగ్లేజెస్ నిన్న గ్రీన్‌వుడ్‌కు బదాన ప్రధాన కార్యదర్శి యూథాంట్‌కు ఈ బ్రిటిష్ పైనికుని దూరాగతం గురించి వివరణ తెలుపుతూ తంతి పంపాడు. మరొక భారతీయ వ్యవసాయదారునికికూడా గాయాలు తగిలాయని బ్రిగ్లేజెస్ తెలియజేశారు.

శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి

డాక్టర్ భాభా ప్రకటన

బొంబాయి, అక్టోబరు 26

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు అనేకరంగాలలో వినియోగించటానికి అపారమైన అవకాశాలు కలవని భారత అణుశక్తి సంఘం అధ్యక్షుడు డాక్టరు హెచ్. జె. భాభా నేడిక్కడ చెప్పాడు.

రేడియో ఐసోటోప్స్ ఉత్పత్తి విషయంలో అంతర్జాతీయ అణుశక్తి సంఘం అధ్యక్షుడు క్రింద ఏర్పాటుచేసిన శిక్షణాతరగతులకు నేడిక్కడ శ్రీ భాభా ప్రారంభోత్సవం చేశారు.

ఈ శిక్షణాతరగతులలో ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికాదేశాలనుండి 24 గురు పాల్గొంటున్నారు.

వీరిలో భారతదేశం నుండి ఆరుగురు, అర్జెంటైనా ట్రైనీలు, కొలంబియా, ఇండోనేషియా, ఇరాన్, ఇరాక్, దక్షిణ కొరియా, మెక్సికో, పాకిస్తాన్ ఫిలిప్పైన్, థాయిలాండ్, ఈజిప్టు మొదలగు దేశాలనుండి మిగతా 18 మంది పాల్గొంటున్నారు.

ఈశిక్షణా తరగతులు కారణంగా, ఇందులో పాల్గొంటున్న దేశాలలో అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు మరింత ఎక్కువ విస్తృతంగా ఉపయోగించటానికి అవకాశాలు ఏర్పడగలవని డాక్టరు భాభా తెలియచేశారు.

ఈ తరగతులను భారతదేశంలో ఏర్పాటు చేయటం, అణుశక్తిలో యిక్కడ సాధించిన అభివృద్ధి క్షేత్రాలు కావలసిన అవకాశాలు యిక్కడ వుండటమే కారణమని చెప్పారు.

ప్రపంచంలో రేడియోఐసోటోపుల ఉత్పత్తి జరిపే ముఖ్యదేశాలలో భారతదేశం ఒకటని, ఇక్కడ 260 రకాలకుపైగా ప్రాథమిక రేడియో ఐసోటోపులను ఉత్పత్తిచేయటం జరుగుతూ వున్నదని వీరు చెప్పారు.

రెండు కుదురుకు పైగా భారతదేశంలోని సంస్థలు ఈ రేడియో ఐసోటోపులను వివిధ రంగాలలో శాంతియుత ప్రయోజనాలకు ఉపయోగించటం జరుగుతూ వుందని వీరు తెలియజేశారు.

ఆస్పత్రులలో రోగనిర్ధారణాలకు, జబ్బులను నయం చేయటానికి వీటిని ఉపయోగిస్తున్నారని చెప్పారు.

వ్యవసాయ రంగంలో పరిశోధనలకు, అనేక పారిశ్రామిక సంస్థలు, కర్మాగారాలలోనికి పరిశ్రమను, రోపాలను తీసిపెట్టడానికి, ఇంకా తదితర అనేక విషయాలలో వీనిని ఉపయోగించటం జరుగుతూ వుందని వీరు తెలియజేశారు.

భారత్‌కు అంతర్జాతీయ సంస్థ రుణం

న్యూఢిల్లీ, అక్టోబరు 26

భారతదేశంలో రైల్వేల అభివృద్ధి పథకాలకు కావలసిన దశ కొమ్మగిని కింద పేరు చేసు కోవడంకోసం అదనపు కోట్ల ఇనుపై లక్షల డాలర్లు (ఒక్కొక్కటి 31 కోట్ల రూపాయలు) అప్పు ఇవ్వడానికి అంతర్జాతీయ అభివృద్ధి అథారిటీవారు నిర్ణయించారు. రైల్వేల విద్యుదీకరణకు అవసరమయిన సామగ్రిని దిగుమతి చేసుకోడానికి కూడా ఈ రుణం ఉపయోగపడుతుంది.

సూడాన్‌లో అధ్యక్షుని పరిపాలన

ప్రభుత్వాన్నిరద్దుచేస్తూ అబ్బాయూద్ ప్రకటన

కార్టూమ్, అక్టోబరు 26

ప్రజాజీవితం కనుగుణమైన పరిస్థితిని నెలకొల్పే నిమిత్తం సైనిక ఉన్నతాధికార సంస్థను, మంత్రివర్గాన్ని రద్దుచేయు నిశ్చయి చినట్లు సూడాన్ అధ్యక్షుడు ఇబ్రహీం అబాద్ నేటిరాత్రి ప్రకటించారు.

1958 నవంబరు 17 న అధికారంలోకి వచ్చిన జనరల్ అబాద్ సైనిక ఉన్నతాధికార సంస్థను, మంత్రివర్గాన్ని ప్రధాన ప్రభుత్వ సంస్థలుగా ఏర్పాటు చేశారు.

గడువారంగా నాడు నగరంలో ఎక్కడా ప్రదర్శనలు జరుపకూడదని కర్ఫ్యూ విధించినప్పటికీ, అబాద్ ప్రకటన వెలువడగానే, వేలకొలది సూడాన్ ప్రజలు కైత్రోవానాలు చేస్తూ రిపబ్లిక్ భవనానికి తరలివచ్చారు.

గుడువారంనాటి రాత్రి బహిరంగ సభను ఏర్పాటు చేయాలనే హక్కు కోసం ఆందోళన జరుపుతున్న సందర్భంలో విద్యార్థులకు పోలీసులకు మధ్య జరిగిన సంఘర్షణలో కార్టూమ్ నగరంలో 8 మంది హత్య గావింపబడ్డారు.

అబాద్ ప్రకటన వెలువడటానికి ముందుగా 10 గంటలవేళ సైనిక ఉన్నతాధికార సంస్థ సభ్యులు సమావేశమయ్యారు.

నూతన ప్రభుత్వ నియామకం విషయంలో సైనిక పౌర నాయకులతో నేడు అబాద్ చర్చలు జరుపుతారని తెలుస్తూంది.

దేశ ప్రజల ఆకాంక్షనుపారంగా, పౌరుషం దక్కి ఆమోదయోగ్యమైన నూతన ప్రభుత్వాన్ని నెలకొల్పేందుకు నూతన రాజ్యాంగాన్ని రచయించేందుకు సత్వరచర్యలు గైకొనగలనని రేడియోద్వారా ఇబ్రహీం అబాద్ ప్రకటన చేశాడు.

విధ్వంసకరచర్యలను సంపూర్ణంగా కార్యక్రమాన్ని వదలివేయవలసినదిగా ప్రజలకు అర్థపతిరు విజ్ఞప్తి చేశాడు. ప్రజాభిప్రాయాలను తెల్పుటకేందుకు ఇప్పటికే సంభవించిన నష్టం చాలునని అయన అన్నాడు.

ఇటీవల దక్షిణ సూడాన్‌లో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిన తర్వాత, ఉత్తర, దక్షిణ సూడాన్‌లలో పెరిగిన వైషమ్యాలకు కారణాలేమిటో పరిశీలించేందుకు సైనిక ఉన్నతాధికార సంస్థ ఒక జాతీయ కమిషన్‌ను గత మాసంలో నియమించింది. నాటినుండి ఏదో ఒక రూపంలో అసంతృప్తి చెలరేగుతూనే వున్నది.

ఆ కమిషన్‌కు తమ అభిప్రాయాలను తెల్పవలసిందిగా ప్రజలను ప్రభుత్వం కోరింది.

యూనివర్శిటీవిద్యార్థులు చర్చలను ప్రారంభించి, ఉద్రిక్త వాతావరణంపై ప్రభుత్వ విధానాలను విమర్శించటం ప్రారంభించారు.

కమిషన్ ముందు మాత్రమే తమ అభిప్రాయాలను వెలువరించాలని చెప్పుతూ, యూనివర్శిటీ విద్యార్థుల చర్చలను ప్రభుత్వం నిషేధించింది.

నిషేధాజ్ఞలను ఉల్లంఘించి చర్చలు కొనసాగించటానికి విద్యార్థులు నిర్ణయించుకున్నారు. అంతలో దేశంలో తీవ్రవర్షపాతం ఏర్పడ్డాయి.

సూడాన్‌లో పౌరాణ్య దాదులు తమ అధికారాన్ని పునర్వ్యవస్థీకరణ గావించేందుకు అల్లర్లకు పడ్డకు విస్తున్నారని అధికారపత్రిక 'అల్‌ఖ్యారా' విమర్శించింది.

ఉన్నతాధికార సంస్థ సభ్యులలో చేదాతి ప్రాయాలమూలంగా సంస్థను రద్దుచేయవలసి వస్తుందని అధికార వర్గాలు ప్రకటించాయి.

అక్టోబరు 22 నుండి సమ్మ

ఒరిస్సాలో వందలాది విద్యార్థుల అరెస్టు

సత్యాగ్రహ సందర్భంలో

కటక్, అక్టోబరు 28

పెప్టెంబరు చివరివారంలో విద్యార్థులపై పోలీసులు జరిపిన కాల్పులపై న్యాయవిచారణ జరపాలని అక్టోబరు 23 వ తేదీ నుండి సాగుతున్న సత్యాగ్రహ సందర్భంలో నేటి దాకా 102 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు.

వీరు జిల్లా కలెక్టరు కార్యాలయంవద్ద సత్యాగ్రహం చేస్తూండగా ఈ అరెస్టులు చేశారు.

కటక్‌లో జరిగిన అరెస్టులుగాక నేడు పూరీలో 28 మంది, కువసేశ్వర్‌లో 11 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు.

ఈ విద్యార్థులు సత్యాగ్రహం చేస్తుండగా వేలాది కోటి విద్యార్థులు ఈ సత్యాగ్రహాన్ని తిలకించారు.

ఈ సత్యాగ్రహం సందర్భంలో ఇదివరకు 150 మందికి పైగా విద్యార్థులను అరెస్టు చేశారు.

మిశ్రా మంత్రివర్గానికి వ్యతిరేకంగా వీరు జినాదాలిచ్చారు.

రాజకీయ నాయకుల అరెస్టు

ఒరిస్సా సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యకర్త శ్రీ విశ్వనాథ్ కుంబియా, హిందీ పత్రికా సంపాదకుడు రాష్ట్రకార్యదర్శి శ్రీ రాజ్‌కిషోర్ మంత్రాయ్, మరోమస్గురు వ్యక్తులు నేడు కటకంవద్దనుంచి అరెస్టుచేయబడ్డారు. కటక్ తదితర పట్టణాలలోని విద్యార్థుల ఆందోళన కార్యక్రమ సందర్భంలో వీరిని అరెస్టు చేశామని అధికారులు ప్రకటించారు.

చైనా చర్యకు నిరసన

ఢిల్లీ బహిరంగసభ తీర్మానం

న్యూఢిల్లీ, అక్టోబరు 26

శాంతికాముక ప్రపంచ ప్రజల కోర్కెను, ముఖ్యంగా ఆసియా-ఆఫ్రికా దాసుల ఆకాంక్షాన్ని మన్నించక అణుధాంబుల పరీక్ష జరిపిన చైనా ప్రభుత్వ చర్యకు ఢిల్లీ పౌరులు విమర్శించారు.

ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన ఏర్పాటయిన బహిరంగ సభలో ఆమోదించిన తీర్మానంలో ఇలా వుంది:

"ఇటీవల జరిపిన అణుధాంబు పరీక్షవల్ల చైనాకు శాంతియుత సహజీవన విధానంలో సమ్మతం లేదనీ, ప్రపంచాన్ని యుద్ధగుండం లోకి దించడానికి నిశ్చయించుకున్నట్లు రుజువయ్యింది."

ఈ సభలో శ్రీమతి అరుణా అసఫ్ అలీ, మీర్ మస్తక్ అహ్మద్ దిహ్యాటీ మేయర్ శ్రీ హెచ్. కె. యన్. బగ్, బ్రిక్ మోహన్ ప్రభృతులు మాట్లాడారు.

టర్కీ విదేశాంగ మంత్రి సోవియట్ సందర్శన

అంకారా, అక్టోబరు 28

టర్కీ విదేశాంగమంత్రి ఫెరిదున్ కమాల్ ఎర్కిన్ సోవియట్ విదేశాంగమంత్రి అహ్వానంపై ఈ నెల 30 న మాస్కో వెళ్తున్నారు. ఆయన సోవియట్‌లో ఆరేడు రోజు లుంటారు. టర్కీ ప్రధాని ఇనోను తీయన ద్వారా సోవియట్ ప్రధాని కోసిగిన్‌కి ఒక సందేశం కూడా పంపుతున్నారు.

సోవియట్‌తో సంబంధాలను మెరుగు పరచుకోవాలనేబుద్ధి టర్కీ ప్రభుత్వానికి ఇటీవల కలిగిందనీ, ఇప్పుడు తలపెడుతున్న ఈ పర్యటన ఇందుకు దివిరుగనుమనీ రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

టిటోతో ఇందిరాగాంధి ఇష్టాగోష్టి సంభాషణలు

బెల్‌గ్రేడ్, అక్టోబరు 28

కేంద్ర సమాచార ప్రసారాల మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నిన్న రాత్రి యుగోస్లావియాకు చేరుకున్నారు.

యుగోస్లావియా అధ్యక్షులు టిటోకి వీరు ఇక్కడ ముఖ్య అతిథిగా వుంటారు.

శ్రీమతి ఇందిరాగాంధీతో టిటో ఇష్టాగోష్టి సంభాషణలు కావించిన అనంతరం, ఆ మే గౌరవార్థం విందు ఏర్పాటు చేశారని యుగోస్లావియా వార్తా సంస్థ టాంజుగ్ నేడిక్కడ తెలియజేసింది.

వీరిద్దరిమధ్య జరిగిన ఈ ఇష్టాగోష్టి సంభాషణలు సలహా నిమిషాలసేపు జరిగినట్లు ఈ వార్తాసంస్థ తెలిపింది.

శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడ ఒక రోజు మాత్రమే వుంటారు.

యుగోస్లావియా సమాచార శాఖమంత్రి పిల్కో నింకెవిచ్‌తో కలుసుకొని ఈమె కొద్దిసేపు మాట్లాడారు.

యుగోస్లావియా సమాచార శాఖలోవారు అనుసరించే పద్ధతుల గురించి ఇందిరా గాంధీకి వీరు వివరించినట్లు తెలుస్తూంది.

ఇందిరాగాంధీ రాకను గురించి, యుగోస్లావియా పత్రికలు ప్రముఖంగా ప్రకటించాయి. రేడియో, టెలివిజన్‌లు ప్రసారాలు చేశాయి. 'గౌరవనీయ అతిథి' అని 'నెహ్రూ కుమార్తె యుగోస్లావియా సందర్శన' అని ప్రముఖంగా ప్రకటించడం ప్రసారాలచేయబడ్డాయి.

యుగోస్లావియా ప్రముఖ పత్రికపాలిటికా, ప్రభుత్వ అధికార పత్రికబోర్బా రెండూ కూడా ఈమె రాక సందర్భంలో వార్తలరాశాయి. యుగోస్లావియా విమానాశ్రయంలో తీసిన ఫోటోలను ప్రముఖంగా మొదటి పుటలలో ప్రకటించాయి.

భారత రాజకీయ ప్రముఖులలో ఈమె చాలామందిని కలిసివచ్చినవి, భారత దేశంనెహ్రూ అదర్శాలను అనుసరించి గందనే హామీ ఈమె కారణంగా పొందవలసిన ఈ పత్రికలు ఈమెను ప్రశంసించాయి.

శ్రీమతి ఇందిరాగాంధీ. బెల్‌గ్రేడ్‌లో చూడవలసిన ప్రదేశాలు సాయంత్రం ఒక గంట సేపు తిరిగి చూసి వచ్చిన తరువాత, తన గౌరవార్థం కమ్యూనిస్టుపార్టీ ప్రముఖులలో ఒకరు,- యుగోస్లావియా పార్టు సెంబులు అధ్యక్షులు ఎడ్వర్‌కార్డెల్జ్ ఏర్పాటు చేసే ఒక విందులో పాల్గొంటారు.

నేలంజిల్లా ధర్మపురి విమానాశ్రయంనుంచి

మద్రాసు శాసన సభకు స్వాతంత్ర్యంగా ఎన్నుకోబడిన ఆర్. ఎన్. వీరప్ప చెట్టియార్ 28 వ తేదీన మరణించాడు.

హిందూ మతాన్ని వదలితే షెడ్యూల్డు అభ్యర్థిత్వానికి అర్హత లేదని సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ, అక్టోబరు 28

షెడ్యూల్డు కులాలకు చెందిన వ్యక్తి బౌద్ధమతాన్ని స్వీకరించాక షెడ్యూల్డు కులాలకు కేటాయించిన విద్యా ఉద్యోగ వర్గం నుంచి ఎన్నుకోబడేబందుకు అభ్యర్థిగా నిలిచే అర్హత లేదని నేడు సుప్రీంకోర్టు నిర్ణయించింది.

1962 జనవరి ఎన్నికలలో మహారాష్ట్ర శాసనసభకు నాగపూర్‌లోని నియోజకవర్గంలో అభ్యర్థి అయిన మిశ్రీలాల్ అనే వ్యక్తిమీద కోర్టు ఈవిధంగా తీర్పునిచ్చింది.

"ఎవరయినా తాను పెనుకటి మతాన్ని వదలి పెట్టి, కొత్తమతాన్ని స్వీకరించినట్లు బహిరంగప్రకటన చేస్తే, ఆయన ఆ రెండో మతాన్ని అనుసరిస్తున్నట్లే, కాపందరుకుంటుంది."

అందుచేత హిందుయేతర మతానికి చెందిన కొన్ని వ్యక్తి 1950 రాజ్యాంగపట్టంలో షెడ్యూల్డు కులాలకు కేటాయించిన సౌకర్యాలను పొందకూడదు.

సుప్రీంకోర్టు శ్రీ మిశ్రీలాల్‌కు అప్పీలును స్వీకరించింది. బొంబాయి హైకోర్టు తీర్పును త్రక్కుకు పెట్టి, ఎన్నికల ట్రిబ్యునల్ నిర్ణయాన్ని స్థిరీకరించింది.

శ్రీ పంజాబురావు చెప్పినట్లు శ్రీ డి. వి. మేహరాజ్ బౌద్ధ మతాన్ని స్వీకరించాడు గనుక ఆయన రిజర్వు స్థానంనుంచి నిలబడడానికి అర్హుడు కాదని ఆయన ఎన్నికను ట్రిబ్యునల్ రద్దు చేసింది.

శ్రీ మేహరాజ్ హైకోర్టుకు అప్పీలుచేశారు. అక్కడ ఆయన బౌద్ధమతం స్వీకరించారనే దానికు తగిన సాక్ష్యాధారం లేదని ట్రిబ్యునల్ నిర్ణయాన్ని తోసివేశారు

సుప్రీం కోర్టు తీర్పును జస్టిస్ కె. ఎల్. మహాజన్ ఇచ్చారు, దానిలో.

బహిరంగంగా ప్రకటన జరిగాక, అమాయకులు అయినందా లేదా అనే పరిశీలన నిరర్థకం. ...ఒకవ్యక్తి హిందువుగా/వుండడం మానాక, దానివలన దక్కిన్యా లభించే ప్రయోజనాలు నారదు పొందరేదు-అన్నారు.

చీఫ్ జస్టిస్ పి. బి. గజేంద్ర గడ్కర్, జస్టిస్ కె. ఎన్. వాంచూ, జస్టిస్ ఎమ్. హిదయతుల్లా, జస్టిస్ రమణీర్ దయాల్, జస్టిస్ కె. ఎల్. మహాజన్‌గార్ల ముందు అప్పీలు విచారణ జరిగింది.

ఢిల్లీ పార్కులో సింహళ బోధివృక్షం మొలక

న్యూఢిల్లీ, అక్టోబరు 25

సింహళంలోని అనూరాధపూర్ నుండి తీసికొనివచ్చిన మహాబోధివృక్షం మొలకను బౌద్ధపవిత్ర గ్రంథాలనుండి మంత్రాలను పఠనం చేస్తూ బౌద్ధులు వల్లిస్తుండగా, భారత ప్రధాని శ్రీ శాస్త్రి నేడు బుద్ధజయంతి పార్కులో నాటారు.

ఈ బోధివృక్ష మొలకను భారత ప్రజలకు, సింహళ ప్రజలు పంపిన బహుమతిగా సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే సింహళంనుండి విమానంలో ఢిల్లీకి వారంరోజుల క్రిందట తీసికొని వచ్చారు.

ఈ మహాబోధి వృక్ష మొలకను ఢిల్లీకి చేర్చిన పిదప ప్రజలందరూ పూజించేందుకు వీలుగా నిన్నటివరకే 'బుద్ధ విహార్'లో వుంచబడింది.

'అనాగరిక ధర్మపాల' జన్మదినోత్సవాల సందర్భంలో ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలో భారత ప్రధానిశ్రీ, సింహళ ప్రధాని శ్రీమతిసిరిమావో బండారనాయకేలు పాల్గొన్నారు. ఈజయంతి ఉత్సవాలను భారత మహాబోధి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి.

బుద్ధభగవానుని ప్రవచనాలను ఆదరించి నట్లయితే ప్రపంచంలో నేడు నెలకొంటున్న విద్వేషం, అవహనం, అనుమానాలు తొలగి శాంతి, సుహృద్భావాలు నెలకొంటాయని ప్రధాని శాస్త్రి బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

సింహళ, భారతదేశాల మధ్య పురాతనం నుండి స్నేహసంబంధాలున్నాయని, ఆ స్నేహ సంబంధాలు నానాటికి బలపడగలవనే దృఢ విశ్వాసాన్ని శ్రీ శాస్త్రి వెల్లడిస్తూ, ఉభయదేశాలు ప్రపంచ సుస్థిర శాంతికి కృషి చేయగలవనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

భారత ప్రజలకు ఈ అమూల్యమైన కానుక ఇచ్చిన సింహళ ప్రధానికి శ్రీ శాస్త్రి అభినందనలు చెప్పారు.

భారతదేశంలో బౌద్ధమత పునర్వికాసానికి అనాగరిక ధర్మపాలుడు తనజీవితాన్నంతా ధారపోశాడని, సారనాథ్, సాంచీ మొదలైన పవిత్ర ప్రదేశాల గౌరవ ప్రతిష్ఠలను దేశదేశాల దాటిన మహాపీఠయని దర్శపాల్‌ను ప్రశంసిస్తూ, ఆయనకు శ్రీ శాస్త్రిశోహద్లు నమర్పించారు.

బుద్ధ భగవానుని సందేశాన్ని 2500 సంవత్సరాల క్రిందట సింహళ ప్రజలకు అందచేసిన అశోకుని పట్ల సింహళ ప్రజలు ఎంతో కృతజ్ఞతాభావాన్ని కల్గివున్నారని సింహళ ప్రధాని సిరిమావో బండారనాయకే ప్రసంగిస్తూ అన్నారు.

ఈనాడు భారతదేశంలో నాటబడిన బోధి వృక్ష కాండ నానాటికి పెరిగిన పిదంగా, సింహళ భారతదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు అభివృద్ధి చెందగలవనే భావాన్ని శ్రీమతి సిరిమావో బండారనాయకే వ్యక్తం చేశారు. బుద్ధుని ప్రవచనాలను భారతదేశంలో ప్రచారం చేయబూనికి తన జీవితాన్ని ధారపోసిన అనాగరిక ధర్మపాలునికి సింహళప్రధాని శోహదు లర్పించారు.

సింహళంలోని అనూరాధ పూర్‌లోని 'మహాబోధివృక్షం' భారతదేశంలోని గయలో గల బోధివృక్షం మొలకే, ఈ గయలోని బోధి వృక్ష ఛాయనే బుద్ధభగవానునికి జ్ఞానోదయమైనట్లు చెప్తారు.

ఆశోకుని పుత్రికయైన 'సంఘమిత్ర' సింహళానికి గయబోధి వృక్షమొలకను అనాటి

వరదబాధితులకు గుంటూరుపట్టణ విద్యార్థి ఫెడరేషన్ సహాయం

గుంటూరు, అక్టోబరు 18

మానవర్ల వరదబాధితుల సహాయార్థమై యిప్పటికి 103 రూపాయల 20 జరిబట్టలు కొన్ని పుస్తకాలు వసూలు చేశామని కార్యకర్తలు పరికొంత కృషిచేసి సహాయ కార్యక్రమం జయప్రదం చేయాలని గుంటూరు పట్టణ విద్యార్థి ఫెడరేషన్ జనరల్ బాడీ సమావేశంలో కార్యదర్శి శ్రీ జ్ఞానేశ్ వివరించారు.

యీ సమావేశం 25-10-64 వ తేదీన రవి డ్యుబోలీనుక్ కాలేజీలో జరిగింది.

సమావేశానికి శ్రీ కర్మ అధ్యక్షత వహించారు. ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు ప్రస్తుత పరిస్థితి విద్యార్థులు దేశం గురించి ఆలోచించవలసిన అవసరాన్ని ఎరిగించారు. అలానే రవిడ్యుబోలీయల్ కాలేజ్‌ప్రిన్సిపాల్ శ్రీకన్‌నాథ్ మాట్లాడుతూ సంఘ సేవాకార్యక్రమాలను యినుపడింపజేయటం ద్వారా సంఘాన్ని కొద్దిమంది విద్యార్థుల సంఘ దశనుండి సర్వుల ఆదరణ పొందే దశకు అభివృద్ధి చేయవలసిందిగా కోరారు.

భారత - అమెరికాల మధ్య ప్రతిరోజు విమాన సర్వీసు

న్యూఢిల్లీ, అక్టోబరు 28

భారతదేశం - అమెరికాల మధ్య భారత వైమానికసంస్థ ఇకమీదట సంవత్సరం పొడుగునా ప్రతినిత్యమూ విమాన సర్వీసును నడుపుతుంది. ఈ ఏర్పాట్లు నేటినుండే అమలులోకి వస్తాయి.

చట్టబద్ధరేషనింగుపై శ్రీ శాస్త్రి ప్రసంగం

[1 వ పేజీ తరువాయి]

పొలాలలో కూడా అదే పద్ధతిగా చేయాలి. తరువాత 10 లక్షల జనాభాను మించిన పట్టణాలలో రేషనింగ్ పెట్టే విషయం ఆలోచించవచ్చు. ఆ పై బడిన పట్టణాల విషయం కూడా పరిశీలించాలి. కంట్రోళ్ళు, నిబంధనలు ఉండనేరాదు. అంతే గాకుండా నిచ్చితంగా అమలు జరపాలి. వచ్చే నెలాల్లో ఆహార పరిస్థితి క్లిష్టంగా ఉంటుంది. మనం దీర్ఘకాల దృష్టి అవలంబించాలి. వచ్చే ఎనిమిది తొమ్మిది మాసాలలో ప్రత్యేక దర్యాప్తు, అదనపు చర్యలు తీసుకోవాలి.

ఒక సంవత్సరం లోపల ఆహార పరిస్థితిని తక్కువ చేసుకోగలమని ఆశాభావం నాకుంది. పెద్ద నగరాలను మేము నిలిపివేశే దొంగ రవాణా, అవినీతి చెలరేగవచ్చు. అట్టి పరిస్థితిని పోలీసులు అచ్చిరంగా ఎదుర్కోవాలి.

నేను ఇటీవల గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళినప్పుడు అక్కడ భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఆహార ధాన్యాలు దొరకడంలేదని చెప్పారు. అందుచేత గ్రామీణ ప్రాంతాల విషయం జాగ్రత్తగా చూడాలి. నేను చేసిన విన్నపాలకు రైతులు జవాబు చెబుతూ పెద్ద భూస్వాములవద్ద ఎంతోఎక్కువగా నిల్వలున్నాయనీ, వర్తకులు యాధిపత్యంలో వారు ఈ విధంగా చేస్తున్నారని రైతులు చెప్పారు. జనరల్ పరకు అగిలే ఎక్కువ ధరలు వస్తాయని బహాశా వారు వేచియుండవచ్చు.

ఆహార ధాన్యాలతో బాటు వస్త్రాలు, వనస్పతి, సుందరా, మున్నగువాటికి కూడా కంట్రోళ్ళు విధించాలి. ఆహార రేషనింగ్ కాస్తురూలో వాటిని ఇవ్వగలరాని.

అగ్రిపెట్టెలు, సైకిళ్ళపైన తదితర వస్తువుల ధరలను అదుపులో పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన కృషి చాలా తక్కువ ఉత్పత్తిదారులద్వారా వారి ఏజంట్లుద్వారా ఈ పనిని సుదుపుగా చేయవచ్చు. ఈ విషయంలో మనం అత్యధికంగా వ్యవహరించాలి. నిర్ణీత ధరకంటే ఎక్కువ అమ్మి, వారి ఏజంట్లనై నెన్నులను రద్దు చేయవచ్చే కాని మనం అవిధంగా చేయలేదు. ఇందువలన అందరూ ఎన్నో బాధలకు గురియయ్యారు.

ప్రభుత్వ శాఖలలో దేనికది ఒక ప్రత్యేక శాఖగావ్యవహరించుకున్నాయి. జిల్లామేజస్ట్రేట్లు రోజు రోజుకు విరుపయోగ మవుతున్నారు. వీటిపాడుదల. సమాజ వికాస కేంద్రాలు, అభివృద్ధి కార్యక్రమాలు మున్నగు వాటిలో వీటి జరుగుతూండో ఒక జిల్లా మేజిస్ట్రేట్ తెలుసుకోవాలి. ప్రస్తుత పరిపాలనలో జిల్లా మేజిస్ట్రేట్ లేదా కమిషనర్ నిబంధనలకు సమన్వయ కర్తగా ఉండాలి.

రేషనింగ్‌పై భిన్నాభిప్రాయం

బొంబాయి, కలకత్తా, తదితర నగరాలలో చట్టబద్ధ రేషనింగ్ ప్రవేశపెట్టాలన్న ప్రధానమంత్రి సూచనపై నేటి సమావేశంలో ముఖ్యమంత్రులు భిన్నాభిప్రాయం వెలిబుచ్చారు.

అందువల్ల రేపు ఆరోగ్యశాఖవృద్ధి మంత్రుల సమావేశం తరువాతనే ఎల్లుండి తిరిగి సమావేశం కావడానికి ముఖ్యమంత్రులు నిర్ణయించారు. నేటి సమావేశం అసంతృప్తంగా ముగిసింది.

సంపత్తిపై యేదో ఒక రకమైన కంట్రోల్ అవసరమనేది కలకత్తా అనుభవం తెలియజేస్తున్నది.

ముందున్న గడ్డు పరిస్థితులను ఎదుర్కోవడానికి అవసరమైన యోర్పాట్లను మన మిప్పటి నుండే చేసుకోవాలి. ఇందుకు దీర్ఘకాలికమైన దృష్టితో తగు విధానం రూపొందించుకోవాలి.

ఈ సంవత్సరం వరిపంట పరిస్థితి చాలా బాగుండే సూచనలున్నవి. రబీపంట కాలంలో కూడా బాగానే పండగలదని ఆశిస్తున్నాం.

పరిస్థితులను అదుపులోకి తెచ్చుకునేందుకు అవసరమైన యంత్రాంగ నిర్మాణం యే ఒక్క రోజులోనో జరిగేపని కాదు. సుదీర్ఘ పరిస్థితి దాగున్నప్పుడే ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.

ఈ సభలో చేయబడే నిర్ణయాలను అన్ని రాష్ట్రాలు సమగ్రంగా అమలు జరపాలి.

ధరలవిధానాన్ని అమలుజరిపే సందర్భంలో ఆహార పరిస్థితి వర్తమాన ధాన్యాలకు విడివిడి పెట్టడం వీలు పడదనేది స్పష్టం.

ధాన్యసేకరణ వ్యూహాన్ని ప్రభుత్వం అదినంలోనే వుండాలని భావించేవారు కొందరున్నారు. అన్ని దశలలోనూ నుంచి పైన కంట్రోలు ఉండాలని కూడా వారు అంటారు. ఈ అభిప్రాయాన్ని కూడా యీ సమావేశంలో చర్చిందాం.

ముఖ్యమంత్రులు రూపొందించే విధానానికి కేంద్రం కట్టుబడి వుంటుంది.

నియ్యం ఆహార మండలాలు పనిచేస్తున్న పరిస్థితినికూడా యీ సమావేశంలో చర్చిందాం. మిగులు రాష్ట్రాల్లో ధాన్యసేకరణకు అవసరమైన యంత్రాంగం ఏర్పాటు సమస్యను తర్చిందాం. వచ్చే సంవత్సరం అనవరిలో ఆహార ధాన్యాల కొనుగోలు ఏర్పడేలాగా యిది అవసరం.

తదుపరి జరిగిన చర్చలో ముఖ్యమంత్రులంతా, ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధరను నిర్ణయించిన పద్ధతిపట్ల తమ సంతృప్తి వెల్లడించారు.

కెమికల్స్, ఫెర్టిలైజర్స్ కార్మికులకు 10 రూ॥ల కరువు భత్యం

శ్రీ సత్యనారాయణరెడ్డి వెల్లడి

హైదరాబాద్, అక్టోబరు 28

ప్రభుత్వ నిర్వహణలోవున్న హైదరాబాద్ కెమికల్స్, ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ కార్మికులకు యీ సంవత్సరం జూన్ 1 వ తేదీనుండి నెలకు 10 రూపాయల చొప్పున కరువుభత్యం హెచ్చింపజేయడానికి ప్రభుత్వం సమ్మతించిందనీ, ఈ విషయాన్ని పరిశ్రమల యూనియన్ అధ్యక్షులు శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి యీ వారం వెల్లడించారు.

కార్మికుల కోర్కెలకిది పాక్షిక విజయం. వేతనాల పరిస్థితి పునః పరిశీలన, బోనస్ చెల్లింపు మొదలయిన కార్మికుల యితర కోర్కెలను గూడా ప్రభుత్వం పానుభూతితో పరిశ్కరించగలదని ఆశిస్తున్నానన్నారు. పని వారికియూనిపాలం దున్నులు, కాలితోళ్ళయిచ్చే సమస్యను కూడా ప్రభుత్వం పరిశ్కరించాలని అని ఆయన విజ్ఞప్తి చేశారు.

పరిశ్రమలో దూరానుఆరికస్థితినియంత్రి, ఉత్పత్తిని పెంచడంలోనూ కార్మికులు కంపెనీలో సహకరించగలరని ఆయన అన్నారు

మూడవసారికాంబోడియాపై అమెరికా విమానాల దాడి

కాంబోడియా ప్రభుత్వ ప్రకటన

కాంబోడియా, అక్టోబరు 28

దక్షిణ వియత్నామ్ ఒక వారంలోనే సరిహద్దులోని కాంబోడియా గ్రామంపై మూడు మార్లు బాంబులు వేసిందని ఆదివారం ఉదయం కూడా విమాన దాడులు సాగుతూనే వున్నాయని కాంబోడియా ప్రభుత్వం ప్రకటించింది.

అమెరికా వైమానిక బలానికి చెందిన రెండు యస్-101 యుద్ధ విమానాలు సరిహద్దులోని కాంబోడియా గ్రామంపై కాంబోడియా రక్షణస్థావరాలున్న (ప్రదేశాలు) మెషీన్‌గన్‌లద్వారా దాడులు జరిపాయని ప్రకటన పేర్కొన్నది. అక్టోబరు 20 న మొట్టమొదటిసారిగా ఈ దాడి ప్రారంభమైందని ప్రకటన తెల్పుతున్నది.

16 విమానాలచే రక్షింపబడుతూ 3 హెలికాప్టర్లు దక్షిణ వియత్నామ్‌నుండి కాంబోడియా సరిహద్దుదాటి అతిక్రమించి నిన్న ప్రయాణించాయని కాంబోడియా సమాచార మంత్రిత్వశాఖ ప్రకటించింది.

ప్రాణాలతో చెలగాటం

(1 వ పేజీ తరువాయి)

3 వేల మంది ఉద్యోగులు పోలీసయ్యారు. దక్షిణ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి శ్రీ కె. రామారావు ఈ సభకు అధ్యక్షత వహించారు.

తంతిరపాలా పనివారి యూనియన్ ప్రతినిధి శ్రీ జి.నాగభూషణం ప్రసంగిస్తూ,ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానంగురించి, ఉద్యోగులకు వస్త్రదానంలో అలవెన్సు గ్రాంటుచేయాలన్న త్రైపాక్షిక కార్మిక మహాసభనిర్ణయాన్ని ప్రభుత్వం అమలుపరచాలని చేయడంగురించీ వివరించారు. ధ్యాంతులను జాతీయం చేయవలసిన అవసరతగురించీ, దొంగ డబ్బును బయటికి లాగవలసిన అవసరాన్ని గురించీ చెప్పారు. ప్రభుత్వం కరువుభత్యం సూత్రాన్ని పునర్నిర్ణయించాలని, కరువు భత్యాన్ని కాల్కులేటింగా పెంచాలనీ డిమాండ్ చేశారు.

కార్యనిర్వాహక శ్రీ వి. కె. ఆదినారాయణ రెడ్డి ప్రసంగిస్తూ. ఆహార సమస్య పరిష్కారం పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న ఉదాసీన వైఖరిని తీవ్రంగా విమర్శించారు.

ఆకలిగొన్న పేద ప్రజానీకంపై పోలీసుల కాల్పుల మూలంగా నలుగురు మరణించినప్పటికీ ఆహారధాన్యాల సప్లయి విషయంలో ప్రభుత్వం వివరంగా చెప్పలేదన్నారు.

హైదరాబాద్‌లో మంత్రులూ, జిల్లాకలెక్టర్లూ సమావేశమైనంత ప్రజానీకానికి తిండి గింజలు ఎలా సప్లయిచేయాలని ఆలోచించడానికిగాదనీ, ఇతర రాష్ట్రాలకు ఎన్నివేల టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేద్దామా అని నిర్ణయించుకోడానికి అని అన్నారు. దేశ ప్రజలకు తిండిపెట్టలేని ప్రభుత్వానికి పరిపాలన సాగించే హక్కు ఎక్కడవుందని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి, ఆహారమంత్రులు తనకు చేసిన వాగ్దానాలను, ప్రాతమూలకంగా ఇచ్చిన జవాబులను అమలు పరచలేదన్నారు. తిండి గింజలు లేనిచే రైతుకు నడపమంటూ 1942లో రైల్వే కార్మికులు పాల్గొన్న సంయుక్త పోరాటాన్నిగుర్తుచేస్తూ కార్మికులు కనీసకట్టుగా తమ సంఘాలను పటిష్టవంతం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆహారధాన్యం దొంగనిల్వదారులను ఉరితీయాలంటూ 1942 లో వందిత నెహ్రూ చెప్పినదానికి వ్యతిరేకంగా ప్రస్తుత పాలకవర్గం తిండి అడిగినవారికి తుపాకి తూటాలు ప్రసాదిందదాన్ని తీవ్రంగా విమర్శించారు.

ఈ ప్రభాస్వామిక ప్రభుత్వం కనీసం దొంగనిల్వదారులను రక్షణ నిబంధనల క్రింద అరెస్టు కూడా చేయకపోగా వారిని రక్షిస్తూవుందనివిమర్శించారు.ప్రజలప్రాణాలతో చెలగాటమాడితే తీవ్ర పరిణామాలు తప్పవని ఆయన దొంగనిల్వదార్లను హెచ్చరించారు.పరిస్థితిమెరుగుపడనిచో సమ్మెలో ఐక్యకార్యాచరణను పూనుకొనవలసినదిగా కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

పదరన్ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రతినిధి శ్రీ యస్. వి. యస్. రామారావు పెరిగిపోను ఎస్మా ఉద్యోగుల తరపున శ్రీ మెర్రిస్వామి, శాలా కార్మికుల ప్రతినిధి శ్రీ యం. గోవిందు లు, ఆల్. యం. యస్. యూనియన్ ప్రతినిధి శ్రీ వి. వి. రెడ్డి కూడా సభలో ప్రసంగించారు.

బ్యాంకులను జాతీయం చేయాలని, దొంగ డబ్బును బయటకులాగాలని, ఆహార ధాన్యాల దొంగ నిల్వదార్లను దేశ రక్షణ నిబంధనల క్రింద శిక్షించాలని, సబ్సిడీ రేట్లకు ధాన్యం దుకాణాలను తెరిపించాలని, ప్రతి వార్డులోను చౌక దుకాణాలను నెలకొల్పాలని, తక్షణమే పది రూపాయల కరువుభత్యాన్ని కాల్కులేటింగా పెంచాలని, కరువుభత్యం సూత్రాన్ని రివైజ్ చేయాలని కోరుతూ ఈ బహిరంగ సభలో తీర్మానించారు.

ఖందరులో

ఖందరు, అక్టోబరు 28

ఖందరులోని తంతిరపాలా శాఖకు చెందిన మూడవ తరగతి, నాల్గవ తరగతి పనివారల సంఘాలు తమిన 24 వ తేదీన నిరసన దినోత్సవం జరిపారు.

ఆహార ధాన్యాల తర్కకం ప్రభుత్వమే చేపట్టాలి. ధ్యాంతులను జాతీయం చేయాలి. కాల్కులేటింగా 10 రూపాయల కరువుభత్యాన్ని పెంచాలని నినాదాలిస్తూ మూడువందలమంది ఉద్యోగులు పట్టణ ప్రధాన వీధులలో ప్రదర్శనలు జరిపారు. తదనంతరం జరిగిన బహిరంగ సభకు గ్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ జి. వి. వి. సుబ్బరాయశాస్త్రి అధ్యక్షత వహించారు.

యస్. జి. టి. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు రమణయ్య, వి. వి. సోమయాజులు తంతి తపాల పనివారి న్యాయమైన కోర్కెలను బలపరుస్తూ ప్రసంగించారు.

తంతి తపాల పనివారి నాయకులు శ్రీయుతులు లక్ష్మీనారాయణ, వి. వి. ఆల్. శర్మ, కె. మూర్తి కేంద్ర ప్రభుత్వోద్యోగుల డిమాండ్లను గురించి వివరించారు.

తక్కావీ రుణాల వసూళ్లు

తక్కావీ రుణాలను ధాన్యం రూపేణా వసూలు చేయాలంటూ ప్రధాని గతంలో చేసిన ఒక సూచన గురించిహూడా ముఖ్యమంత్రులు తను అభిప్రాయాలు చెప్పారు. ఇది చాలా కష్టసాధ్యమైనదని అని కొందరు చెప్పగా, మరికొందరు తామందుకు ప్రయత్నించి చూడగలమని చెప్పారు.

భూమిశిస్తునూ, తక్కావీ రుణాలనూ వస్తురూపంలో వసూలుచేయడం రైతులకు దాదాపుగా పుట్టుందనీ, కాగా యీ అంశాన్ని స్వచ్ఛంద పద్ధతిపై మాత్రమే అమలుజరపవచ్చని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సహాయ్ చెప్పారు.

ఆహారమంత్రి ప్రసంగం

ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తనతొలి ప్రసంగంలో యూ కమిటీ సిఫార్సులను ముఖ్యమంత్రులకు వివరించారు. ఆ కమిటీ

[illegible]

తబ్బును బయటకులాగాలని, ఆహార ధాన్యాల దొంగ నిల్వదార్లను దేశ రక్షణ నిబంధనల క్రింద శిక్షించాలని, సబ్సిడీ రేట్లకు ధాన్యం దుకాణాలను తెరిపించాలని, ప్రతి వార్డులోను చౌక దుకాణాలను నెలకొల్పాలని, తక్షణమే పది రూపాయల కరువుభత్యాన్ని కాల్కులేటింగా పెంచాలని, కరువుభత్యం సూత్రాన్ని రివైజ్ చేయాలని కోరుతూ ఈ బహిరంగ సభలో తీర్మానించారు.

బహుళార్థ సాధక కుటుంబ సంక్షేమం

నాలుగో ప్రణాళికలో మరో కొత్త పథకం

శ్రీనగర్, అక్టోబరు 28

నాలుగో ప్రణాళిక కాలంలో బహుళార్థ సాధక కుటుంబ సంక్షేమ పథకం, దేశం అంతటా ప్రవేశపెట్టబడుతుందని శ్రీమతి సుశీలా నయ్యర్ పత్రికా విలేకరుల గోష్ఠిలో అన్నారు.

ఈ పథకం ప్రకారం రెండేసి పేరుండికి ఇద్దరు ఆరోగ్య కార్యకర్తల్ని (ఒకరు శ్రీ వేరోకరు పురుషుడు) వారి రక్షణకై నియమిస్తారు.

ఆరోగ్యంగా జీవించడం, మంచి ఆహారం తీసుకోవడం, కుటుంబ నియంత్రణ, శిశుపరిరక్షణ విషయాలలో ఆ కార్యకర్తలు ప్రజలకు శిక్షణ నిస్తుంటారు.

రేడియో

గురువారం, అక్టోబరు 29
శక 1886 ★ కార్తీక 6

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు 6-40 అం. వా: 6-45 బొమ్మరాజు నీతారామదాసు - కృతులు: 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా: 7-15 దతురంగం: 7-30 తె. చంద్రమౌళి: 8-00 అం. వా: 8-15 ప్రాంజలి: 8-30 క్లారినెట్: 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-30 గానసుధ: 11 45 మాధ్యమిక పాఠశాలలకు: 12-15 వార్తలు - వ్యాఖ్యలు: 12-30 హై. రిలే: 1-00 తె. చంద్రమౌళి: 1-30 వార్య సంగీతం: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6.05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 గ్రామస్థులకు: రణతిక్కన- బుర్రకథ: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 హై. రి: 7-45 మ. రిలే: 8-30 ధ. రిలే: 8-40 ఏల్మ సంగీతం: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఆంగ్లమున: 9-25 విరామసంగీతం: 9-30 హరి హర లీల విలాసం - మేలట్టూరి వారి సంగీతనాటిక: 10-30 అం. వా: 10-35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ: 6-40 అం. వా: 6-45 మి. రిలే: 6-55 సూక్తి ముక్తావళి: 7-00 తె. వా: 7-15 సంకీర్తనం: 7-30 వాద్యకదంబం, 7-45 సంగీత కళిక: 8-00 అం. వా: 8-15 మి. వలె: 8-30 వి. వలె: 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 మి. రిలే: 12-15 హై. వి. వలె: 12-30 కార్మికులకు - యక్ష ప్రశ్నలు: 1-00 శ్రీలకుకి ఉద్యా: 1-30 చిత్ర వీణ: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 సుగం సంగీత్; 2-10 ఉ. వా: 2-30 విస్పర్ హూస్పేస్ ఖాన్: 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6.05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 హై. వి. వలె: 7-00 తె. వా: 7-15 హై వి: వలె: 7-45 మ. రిలే: 8.30 ధ. రిలే: 8-44 స్వరమండల్ వదన్ - విలయ విద్వాంసులు: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఉ. వా: 10-30 అం. వా: 10-35 వాతావరణ మూదన, సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - బి

265.1 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుంచి రాత్రి 9-30 వరకు

హైద్రాబాద్ - బి

కడప

265.1 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుంచి రాత్రి 9-30 వరకు

మద్రాస్ - బి

211.8 మీ (1420 కిలోసై)

60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళ గానం: 7-00 తె. వా: 7-15 సంగీతముంటుంది: 7-30 మ. ఎ. వలె: 8-00 అం. వా: 8-15 సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు: 12-30 మ. ఎ. వలె: 1-00 ఎస్. వి పార్థసారథి: 1-30 అం. వా: 1-40 గీత మంజరి: 1-50 తె. వా: 2-00 మెదర గీత: 2-10 మ. ఎ. వలె: 2-40 సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం: 6-00 అం. వా: 6-05 మ. ఎ వలె: 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు (ఆంగ్లం): 6-30 కార్యక్రమ వివరణ - తమిళం: 6-35 వయోలిన్: 7-00 తె. వా: 7-15 వీణ - క్లారినెట్: విలయ విద్వాంసులు: 7-30 ఆర్. వేదవల్లి: 7-45 రాగం, తానం, పల్లవి: 8-30 శ్రోతల కోరిన పాటలు: 8-35 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఆంగ్ల మున: 9-30 మ. ఎ వలె: 10-30 అం. వా: 10-35 సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.8 మీ (1420 కిలోసై)

60.98 మీ (4920 కిలోసై)

మధ్యాహ్నము: 11-45 హై. ఎ. వలె: 12-15 లలితసంగీతం: 12-30 హై. ఎ. వలె: 1-00 యామత్రి వరలక్ష్మి: 1-30 హై. ఎ. వలె: 2-10 యామత్రి వరలక్ష్మి: 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె: 6-20 గ్రామస్థులకు: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 రాష్ట్రనికాప వేదిక: ఆంధ్రదేశీటి పాటలలా ప్రణాళికలు - గోష్ఠి: 7-45 హై. ఎ. వలె: 8-30 మనక్కాల్ వరదరాజన్: 8-55 హై. ఎ.వలె: 9-15 ఆంగ్లమున: 9-30 హై. ఎ వలె: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.8 మీ (1420 కిలోసై)

60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళ గానం: 7-00 తె. వా: 7-15 సంగీతముంటుంది: 7-30 మ. ఎ. వలె: 8-00 అం. వా: 8-15 సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు: 12-30 మ. ఎ. వలె: 1-00 ఎస్. వి పార్థసారథి: 1-30 అం. వా: 1-40 గీత మంజరి: 1-50 తె. వా: 2-00 మెదర గీత: 2-10 మ. ఎ. వలె: 2-40 సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం: 6-00 అం. వా: 6-05 మ. ఎ వలె: 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు (ఆంగ్లం): 6-30 కార్యక్రమ వివరణ - తమిళం: 6-35 వయోలిన్: 7-00 తె. వా: 7-15 వీణ - క్లారినెట్: విలయ విద్వాంసులు: 7-30 ఆర్. వేదవల్లి: 7-45 రాగం, తానం, పల్లవి: 8-30 శ్రోతల కోరిన పాటలు: 8-35 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఆంగ్ల మున: 9-30 మ. ఎ వలె: 10-30 అం. వా: 10-35 సమాప్తి - జన గణ మన.

ACCOUNT TEST

Questions, Answers & Summaries for Parts I, II, Executive Officers, P. W. D & Zillaparishad Employees are available. Apply.

ACCOUNT TEST INSTITUTE. MADRAS-8.

అప్పు పొందండి

జాకట్టు లేకుండా డబ్బు అప్పుగా యివ్వబడును. తిరిగి నెలవారి వాయిదాలమీద చెల్లింపతప్పును. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి.

CITIZEN TRADERS (Va)- BOMBAY - 54.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ అక్టోబరు 27

విజయవాడ రీజినల్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ రైతుల 23-10-64 నఅందజేసినఉత్పత్తి దారులనుండి కొనుగోలు చేయబడిన టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు, రేట్ 220½ పౌనులు)

ధాన్యం

		75 కి.	100 కి.
నంబర్లు:	విజయవాడ	రు. 35-25	47 00
"	కాకినాడ	38 00	48 00
"	చిత్తూరు	40 25	50 67
అమ్మకాలు:	విజయవాడ	35 00	48 66
"	తాడేపల్లిగూడెం	30 00	40 00
"	కాకినాడ	35 00	48 66
"	అముడాలవలస	42 00	56 00
వన్నకృష్ణకాటుకలు:			
	తాడేపల్లిగూడెం	32 67	43 56
వన్నలు:	అముడాలవలస	43 50	58 00
మొలకొయకులు:	నెల్లూరు	39 71	52 94

మిల్లు బియ్యం

నంబర్లు:	విజయవాడ	రు. 69 00
"	కాకినాడ	69 00
అమ్మకాలు:	విజయవాడ	64 00
"	తాడేపల్లిగూడెం	64 00
"	కాకినాడ	64 00
"	అముడాలవలస	64 00
వన్నకృష్ణ కాటుకలు:		
"	తాడేపల్లిగూడెం:	63 00
నంబర్లు:	చిత్తూరు	81 00
"	కాకినాడ	—
వన్నలు:	అముడాలవలస	69 00
మొలకొయకులు:	నెల్లూరు	77 00

వేరుశనగ

కాయలు	విజయవాడ కొత్తని	56 52
"	నంద్యాల	82 50
"	ఆదోని	78 12
"	విజయనగరం	57 78
పప్పు	విజయవాడ	125 00
"	నంద్యాల	104 17
"	ఆదోని	125 00
"	విజయనగరం	104 00
నూనె	విజయవాడ	220 00
"	నంద్యాల	225 00
"	ఆదోని	250 00
"	విజయనగరం	231 00

ఆపరాలు

కందులు:	విజయవాడ	రు. 107 00
"	గుంటూరు	104 00
"	అముడాలవలస	88 81
మినుములు:	విజయవాడ	72 00
"	గుంటూరు	78 00
"	అముడాలవలస	88 81
పెసలు:	విజయవాడ	77 00
"	గుంటూరు	84 00
"	అముడాలవలస	94 66
శనగలు:	విజయవాడ	105 43

జొన్నలు

అనంతపురం:	తెల్లని	65 00
నంద్యాల:	పచ్చని	63 00

తెల్లగింజ

అనకాపల్లి:	మొదటిరకం	87 40
"	మూడవరకం	72 00
చిత్తూరు	మొదటిరకం	76 00
"	మూడవరకం	63 68

తీపిపప్పు

మోరి:	అమెరికన్‌రకం	రు. 695 00
"	దేశవాళి	650 00
"	బద్దలు	558 00
"	ముక్కలు	418 00

మిర్చి

82 ఒకటవ రకం	గుంటూరు	195 00
5 రెండవ రకం	"	180 00

వెయ్యి

	వల్లూరు	దేశవాళి
గుంటూరులో	630 00	640 00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు) కొత్తవి: పాతవి

విజయవాడ:	165 00	203 00
రాజమండ్రి	175 00	220 00
పాలకొల్లు:	180 00	230 00

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు	రు. 150 00
"	కాస్పాడు	164 00
"	దుంపలు	135 00
కడపలో	కొమ్ములు	143 05
"	దుంపలు	129 15

జనపనార

విజయనగరం	మొదటిరకం	93 77
	రెండవరకం	85 74
	మూడవరకం	79 04

ఒలింపిక్ పోటీలలో రష్యాకు అగ్రస్థానం

వివిధ దేశాలు సంపాదించిన పాయింట్ల వివరాలు

టోకియో, అక్టోబరు 26

టోకియో ఒలింపిక్ ఆటల పోటీలలో అన్ని దేశాలకంటే ఎక్కువపాయింట్లు సంపాదించిన పనత సోవియట్ యూనియన్‌కు దక్కింది.

పోటీలలో మొదటి స్థానానికి 7 పాయింట్లు, రెండవ స్థానానికి అయిదు పాయింట్లు, మూడవ స్థానానికి నాలుగు పాయింట్లు, నాలుగవ స్థానానికి మూడు పాయింట్లు, అయిదవ స్థానానికి రెండు పాయింట్లు, ఆరవ స్థానానికి ఒక పాయింటు చొప్పున వివిధదేశాలకు వచ్చిన పాయింట్ల మొత్తం ఈ క్రింది విధంగా వుంది:

రష్యా 607, అమెరికా 581, జర్మనీ 337 జపాను 234, ఇటలీ 185, హంగరీ 175, పోలండు 151, బ్రిటన్ 136, ఆస్ట్రేలియా 129, చెకోస్లావేకియా 101, ఫ్రాన్సు 97, రుమేనియా 93, హాలెండ్ 70, స్వీడన్ 68, బలెరియా 65, ఫిన్లండ్ 39, న్యూజిలాండ్ 38, డెన్మార్క్ 36, టర్కీ 33, కెనడా 37, స్విట్జర్లాండ్ 37, యుగోస్లావియా 37, దక్షిణకొరియా 23, బెల్జియం 19, ఇరాన్ 17, అర్జంటీనా 14 అల్జీరియా 14, ట్రినిడాడ్ 13, ఇథియోపియా 10 ఇండియా 10, ఆస్ట్రియా 9, బ్రెజిల్ 8, ఐర్లండ్ 8, ట్యునీసియా 8, బహామాస్ 7, క్యూబా 7, కీన్యా 7, మెక్సికో 6, నైజీరియా 6, స్పెయిన్ 6, ఐస్లండ్ 5, రిపబ్లిక్ 5 5, పాకిస్తాన్ 5, ఫిలిప్పీన్స్ 5, ఘనా 3, యుగోస్లేవియా 3, పోర్టుగల్ 3, అఫ్ఘనిస్తాన్ 2, బెర్ముడా 2, నార్వే 2, తైవాన్ 2 ఎథి 1, పెరూ 1, వెనిజులా 1.

పతకాలలో రష్యాదే పైచేయి

టోకియో ఒలింపిక్స్‌లో రష్యా మొత్తం 96 పతకాలను గెలుచుకొనగా, అమెరికా 90 పతకాలను సంపాదించింది.

మొట్ట మొదటగా సోవియట్‌యూనియన్ 1952 లో హెల్సింకీలో జరిగిన ఒలింపిక్స్ పోటీలలో పాల్గొన్నది. ఆ సంవత్సరం అమెరికా 76 పతకాలను సంపాదించుకొంటే, రష్యా 69 పతకాలను సంపాదించుకొన్నది.

అటు తరువాత 1956 లో మెల్‌బోర్న్‌లో జరిగిన ఒలింపిక్ పోటీలలో రష్యాకు 98 పతకాలు, అమెరికాకు 74 పతకాలు లభించాయి.

1960 లో రోమ్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో రష్యాకు 103 పతకాలు, అమెరికాకు 71 పతకాలు లభించాయి.

కోళ్ళు, చేపలు వగైరా అభివృద్ధి పథకాలకు కేంద్రం గ్రాంటు

హైద్రాబాద్, అక్టోబరు 26

పందులు, కోళ్లు, వండులు, చేపలు, కూరగాయలు వగైరా ఇతరేతర ఉత్పత్తి పథకాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రు. 1 కోటి 30 లక్షలు ఇవ్వడానికి కేంద్రం నిర్ణయించింది.

ఈ పథకాల అభివృద్ధి విషయమై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరపడానికి వచ్చిన కేంద్ర వ్యవసాయశాఖ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఐ. జె. నాయుడు పత్రికలవారితో మాట్లాడుతూ, ఇదివరకు కేటాయించిన 38 లక్షలుగాక ఈ మొత్తం ఆంధ్రకు కేటాయించామన్నాడు.

ఇప్పుడు అదనంగా కేటాయించిన కోటి 30 లక్షలు, ఈ దిగువ విధంగా అప్పుపెట్టబడతాయి.

చేపలు 45 లక్షలు, కోళ్ళు పెంపకం 25 లక్షలు, కూరగాయలు, వగైరా 33 లక్షలు, కంపోస్టు, మురుగు నివారణ 32 లక్షలు.

భారత ప్రజలకు ద. ఆఫ్రికా నాయకుని అభినందనలు

లండన్, అక్టోబరు 26

కైరో అలీన దేశాల మహాసభలో దక్షిణ ఆఫ్రికా సమస్యపట్ల, అలాగే ఇతర వలస ప్రాంతాల సమస్యలపట్ల భారత ప్రతినిధి శ్రీ కృష్ణ అవలంబించిన వైఖరికి దక్షిణ ఆఫ్రికాలోని భారతీయ నాయకుడు డాక్టరు వై. యం. దాదూ హృదయపూర్వకంగా తెలిపారు.

శ్వేతజాతి ఆధిపత్యాన్ని నిలబెట్టేందుకు పథకాలన్ని నగ్నంగా ప్రదర్శిస్తున్న దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వంపై అదేక ప్రజల సాయుధ తిరుగుబాటుచేయక తప్పదనే విషయాన్ని భారత ప్రజలు గ్రహించి అమోదించారని దాదూ పత్రికా విలేకరులకు చెప్పడించారు.

ప్రపంచంలో వలస జాతివివక్షణ విధానాలకు వ్యతిరేకంగా పొగుతున్న మహోద్యమంలో భారతదేశం విశ్వహింతవలసిన ప్రముఖపాత్రను భారత ప్రజలు గుర్తించారని ఆయన అన్నారు.

8 వారాలపాటు భారతదేశంలో పర్యటించిన అనంతరం ఆయన నిన్ననే లండన్ చేరారు.

నీచమైన జాతివివక్షణ విధానాన్ని అమలు జరుపుతున్న వెస్టిండ్ ప్రభుత్వంపై ఆర్థిక ఆంక్షలు విధించాలన్న బరాప విలుపుకు భారత ప్రజలు హర్షామోదాలను తెల్పుతున్నారు. దక్షిణాఫ్రికా జాతీయ స్వాతంత్ర్యానికి వివిధ రూపాల్లో సహాయపడాలని భారత ప్రజలు కాంక్షిస్తున్నారని ఆయన చెప్పారు.

విద్యా సదస్సు సిఫార్సులకు విద్యార్థి ఫెడరేషన్ హర్షం

కళాశాల పరీక్షలు ఈ ఏడే ప్రాంతీయ భాషలో రాసుకునేందుకు వీలుకలిగించాలని డిమాండ్

విజయవాడ, అక్టోబరు 26

గతరెండు రోజులుగా హైద్రాబాద్‌లో జరిగిన విద్యా సదస్సు సిఫారసులను అభినందిస్తూ యిదుకు దోహదంగా యీసంవత్సరమే కళాశాలపరీక్షలలోయిష్టపడిన విద్యార్థులు ప్రాంతీయ భాషలో సమాధానాలు వ్రాసుకొనేందుకు అవకాశం యివ్వ వలసిందిగా కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ సి. రామచంద్రరావు ప్రధాన కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు యీ దిగువ ప్రకటన చేస్తున్నారు:

కళాశాలల్లో ప్రాంతీయ భాషలో విద్యాబోధన జరగాలని 1937 లో ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రారంభించబడినప్పటినుండి విద్యా పురోభివృద్ధికి ఒక ప్రధాన ఆశయంగాకోరుతూ వచ్చింది.

ప్రాంతీయ భాషలో విద్యను నేర్చుకోవటం ద్వారా విద్యార్థులు తక్కువకాలంలో ఎక్కువ విజ్ఞానాన్ని ఆర్జించి తద్వారా దేశపునర్నిర్మాణ కార్యక్రమాలలో విరివిగా యువకులు పాల్గొనే అవకాశం కలుగుతుందని విద్యార్థి ఫెడరేషన్ వివరించింది. అలానే రాష్ట్రంలో విద్యా సమైక్యత కలుగజేయటంద్వారా రాష్ట్ర సమైక్యతకు దోహదం కలుగజేయాలని కూడా కోరడం జరిగింది.

అలానే విద్యా రంగం నిర్ణయాలు కూడా అభివృద్ధికరంగానే వున్నాయి.

యీలాంటి ముఖ్యమైన విధానాలను అమలుకు వీలుగా రాష్ట్ర విద్యా సదస్సు తీసుకున్న నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అభినందిస్తూంది. పోతే, యీ విధానాలను అతి త్వరగా ప్రారంభించడానికి దోహదంగా యీ సంవత్సరం పరీక్షలు వ్రాయగల విద్యార్థులకు ప్రాంతీయ భాషలో వ్రాసుకొనే అవకాశం కలుగజేయాలి.

అలానే గతంనుండి విద్యార్థులు ఆందోళన సాగిస్తున్న డిగ్రీకోర్సులో డిటెన్షనులాంటి ముఖ్యసమస్యలనుకూడా విద్యాధికారులు చాలా రహస్యంగా పరిష్కరించి విద్యావివృద్ధికి మరింత దోహదం చేయగలరని అనిస్తున్నాము.

కంట్రోళ్లు ఉండడం అవసరం

డాక్టర్ వి. కె. ఆర్.వి. రావు ప్రసంగం

హుబ్లీ, అక్టోబరు 24

ప్రణాళిక నైపుణ్యంకు అత్యంతర కారణాలు ప్రధానమనీ, ప్రస్తుతపరిస్థితిలో కంట్రోళ్లు ఉండడం అవసరమనీ, ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ వి. కె. ఆర్. వి. రావు ఇక్కడ కర్నాటక వాణిజ్యమండలి సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. కొత్త పరిశ్రమలు నెలకొల్పడానికి ఇవేమీ అడ్డుగావని ఆయనఅన్నారు. ప్రభుత్వ రంగం అత్యంతావశ్యకమని, శ్రీ రావు అన్నాడు. నాలుగ ప్రణాళికకు రు 22 వేల కోట్ల వ్యయం సరియైనదే అనీ, ఈ ప్రణాళికలో ద్రవ్యోల్బణం, లోటు బడ్జెట్ విధానాలు ఏమీఉండవనీ, స్వయంపోషక్తతి అధికం చేసే కార్యక్రమం ఉన్నదనీ, అందు చేత అనుకున్న లక్ష్యాలను సాధించడం జరుగుతుందనీ అన్నారు. 1972 నాటికి వ్యక్తి సగటు ఆదాయం రు 20 లక్ష పెరుగుతుందన్నారు.

విదేశీ ప్రతినిధులపట్ల ద. రొడీషియా అమర్యాద

లుసాకా, అక్టోబరు 26

ఆఫ్రికన్లను మాత్రమే పాస్‌పోర్టులు చూపించమన్నందుకు విరసనగా జాంబియా స్వాతంత్ర్య దినోత్సవాలలో పాల్గొని ఒక బస్సులో వస్తున్న అతిథులు దక్షిణ రొడీషియా సరిహద్దు గస్తీ కేంద్రం వద్దనుండి తిరిగి వెనక్కి వెళ్ళిపోయారు.

దక్షిణ రొడీషియా సరిహద్దు గస్తీ కేంద్రం దగ్గరకు తమ బస్సు రాగానే ద. రొడీషియా అధికారి ఒకరు తమ బస్సు ఎక్కి ఆఫ్రికన్లు పాస్ పోర్టులు చూపించాలని అన్నారని బస్సులో ప్రయాణం చేసిన పత్రికావిధులు చెప్పారు.

ఆ బస్సులో ఇథియోపియన్ విదేశాంగ మంత్రి గోడ్మేర్ కూడా వున్నారు.

ఆ అధికారి మాటలు విన్న గోడ్మేర్, మిగతా ప్రతినిధులూ ఆశ్చర్య పోయారు. వర్షంలో నిమిత్తం లేకుండా అందా తిరిగి జాంబియాపై పుకు పోవడానికి నిర్ణయించుకున్నారు.

విక్టోరియా జలపాతం ప్రాంతాన్ని చూడటానికని నిన్న మధ్యాహ్నం ఈ ప్రతినిధులు బయలుదేరారు.

ఈ జలప్రపాతం కొంత భాగం జాంబియా ప్రాంతంలోనూ, కొంత ద. రొడీషియాలోనూ వుంది.

చైనా అణుబాంబు

(1వ పేజీ తరువాయి)

పుస్తకాలు రాస్తున్నారు.

చైనా అణుబాంబు పరీక్షవలన ఆసియాలో ఉద్రిక్తతలూ, ప్రమాదాలూ పెరిగేకొద్దీ ప్రారంభమయినట్లుగా భావిస్తున్నదని న్యూయార్క్ టైమ్సు పైన విలేకరి వ్రాస్తున్నాడు.

చైనా అణుబాంబు పరీక్ష జరిపిన వెనువెంటనే అమెరికా చైనాన్యాధికారులూ, ప్రభుత్వాధికారులూ దాని ప్రాముఖ్యత ఏమీ లేనట్లు నటిస్తారు.

చైనీయులు తమ బాంబులో సులభంగా లభ్యమయ్యే ప్లూటోనియమునుగాక పరిపక్వత చేసిన యురేనియమును వుపయోగించడమూ, అణుభేదనానికై మీద పద్ధతినిగాక విభిన్న (ఇంప్లోజన్) విధానాన్ని వుపయోగించడమూ జట్టి చైనావారి పరిశ్రమల నిర్వహణ సామర్థ్యం దాని విస్తృతప్రాతిపదికగలదిగానూ, హెచ్చు సమర్థవంతమైనదిగానూ భావించబడుతుంది.

ఆహార క్లిష్ట పరిస్థితి పరిష్కారానికి మార్గం

ఆధునిక శాస్త్రీయ పద్ధతుల్ని రైతులు విరివిగా చేపట్టాలని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 26

వ్యవసాయరంగంలో ఆధునిక శాస్త్రీయ పద్ధతుల్ని విరివిగా అనుసరించి రైతులచేతులు పటిష్టపరిచినట్లయితే నేటి ఆహార క్లిష్ట పరిస్థితిని పరిష్కరించవచ్చునని "క్షుద్బాధ నివారణవారోత్సవం" సందర్భంలో ఇక్కడ ఏర్పాటు చేసిన ఒక గోష్ఠిలో కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అన్నారు.

పుష్టికరమైన ఆహారాన్ని, ఆహార పదార్థాల్ని సమభార్యలుంటై గల సమస్యలను దరిచేరనివాని తో ఈ గోష్ఠిని ఏర్పాటు చేయడం జరిగింది.

కొందరికి కడుపునిండా కొత్తగా దొరికుతున్న ఒక ఉక్కు కర్మాగారాన్ని సమర్థవంతంగా నడిపిస్తుంటం లేకపోగా, వ్యవసాయ రంగంలో మాత్రం ఆధునిక శాస్త్రీయ పద్ధతుల్ని ప్రవేశపెట్టటానికి అనేక అడ్డంకులు, అర్థంతరాలు ఎదురవుతున్నాయని వీరు చెప్పారు.

భారతదేశంలోగల అసంఖ్యాక రైతు కుటుంబాలు సాధారణంగా బాలా వెనుకబడి వున్నటువంటివి. వ్యవసాయ రంగంలో సాంప్రదాయికమైన పాతపద్ధతుల్ని అనుసరించటానికి సిద్ధపడుతున్నారేతప్ప ఆధునిక శాస్త్రీయ పద్ధతుల్ని అనుసరించటానికి సాధారణంగా ముందుకు రావటంలేదు. వారికి ఈ ఆధునిక శాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల్ని నేర్పి, పాతపద్ధతులకు బదులుగా ఆధునిక పద్ధతుల్ని వారి అనుసరించేటట్లుచూచి వారిచేత పంటలను ఎక్కువగా పండించేందుకు కృషిచేయటం అవసరం అని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పాడు.

'క్షుద్బాధానివారణవారోత్సవం'జరపటంవల్ల జనాభా పెరుగుదల, దానివల్లసంభవించే ఆహార సమస్యలు మొదలగు వివరాలను గురించి ప్రజలు తెలుసుకోవటం జరుగుతుందని వీరు చెప్పారు. పరిస్థితులు తగినట్లు ప్రజలు ఆహార అలవాట్లను కూడ మార్చుకోవడం అవసరమని ఏదో ఒక ఆహార పదార్థం మీదే ఆధారపడకుండా చేయడం, మక్కు, పాలు, దాని ఆధార పదార్థాలు ప్రజలు ఎక్కువగా వాడాలని చెప్పాడు.

నౌకాశ్రయాలు తేని దేశం రవాణా సమస్యలను పరిష్కరించిన బరాస కమిటీ రిపోర్టుగూర్చి భారత ప్రతినిధి రాజ్ ఉపాధ్యాయ ఎన్నికయ్యాడు.

నాగభూమి శాంతి సంప్రతింపులు

నవంబరు 15 న ప్రారంభించాలని శాంతిసంఘం సూచన

కలకత్తా, అక్టోబరు 26

నవంబరు 15 వ తేదీన, ప్రభుత్వ ప్రతినిధివర్గానికి, అజ్ఞాత నాగనాయకులకు మధ్య తిరిగి శాంతి సంప్రతింపులు వెదేమా గ్రామంలో ప్రారంభించాలని నాగభూమి శాంతి సంఘం సూచించిందని నే దిక్కడ అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

రాజకీయ ఆశయాలను పాటించడానికి అనుమతులను ఉపయోగించటాన్ని పరిత్యజించాలని, ఈ శాంతి సంఘం సూచనపై యం ప్రభుత్వంనుండి గాని, అజ్ఞాత నాగనాయకులనుండి గాని ఇంతవరకు ఎటువంటి జవాబు శాంతిసంఘానికి అందలేదని ఈ అధికారవర్గాలద్వారా తెలుస్తూవుంది.

ఈ సూచన విషయంలో రెండు ప్రతినిధి వర్గాలతోను మాట్లాడవలసిన అవసరం కలిగినట్లయితే, శాంతిసంఘం ముందుగానే, ఈ రెండు ప్రతినిధి వర్గాలతోను సంప్రతింపులు జరపవచ్చునని కూడ చెప్పటం జరిగింది.

బరౌనీ నూనెశుద్ధి కర్మాగార ప్రాంతానికి గంగానది ప్రమాదం

బరౌనీ, అక్టోబరు 26

ముంగేర్ జిల్లా బెగూసరాయ్‌సబ్‌డివిజన్‌లో నుమేరియా గ్రామ సమీపంలో గంగానది గట్టు కోతబడిపోతూంది.

ఆ ప్రమాదం బరౌనీ నూనె కర్మాగార ప్రాంతానికి తగులుతుంది గనక, రిపేర్ కట్ట నిర్మించవలసిందిగా బరౌనీ నూనె శుద్ధి కర్మాగారం జనరల్ మేనేజరు కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలుస్తూంది.

నందిగామతాలూకా కమ్యూనిస్టు మహాసభ

నవంబరు 5, 6 తేదీలలో

నందిగామ, అక్టోబరు 26

నందిగామ తాలూకా 7 వ కమ్యూనిస్టు పార్టీ మహాసభ నందిగామలో నవంబరు 5, 6 తారీకులలో జరుగుతుంది. 5 వ తేదీ 2 గంటలకు సభ ప్రారంభ మవుతుంది. ప్రతినిధి సభ నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు, శ్రీ నల్లమల గిరిప్రసాదరావు, జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పైనేని లక్ష్మణస్వామి, శ్రీ పాటిబండ్ల కోదండరామయ్య గార్లు పాల్గొంటారు.

సవరణ

నిన్నటి "విశాలాంధ్ర" పత్రికలో తిరువూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ వార్త నందిగామ తాలూకా మహాసభగా హెడ్డింగ్‌లో నడిచింది. ఈ పొరపాటుకు చింతిస్తున్నాం.-సం

కీన్యాలోని భారతీయులకు టాంబోయా మందలింపు

ఆఫ్రికన్లపట్ల తూష్ణీంభావాన్ని ప్రర్శించుతున్నందుకు

నైరోబీ అక్టోబరు 25

కీన్యాలోని భారతీయుల తీనీటివిందు ఆహ్వానాలకు కీన్యాప్రభుత్వ మంత్రులు, నాయకులు అంగీకరించరాదనినిర్ణయించినట్లు కీన్యా న్యాయ శాఖామంత్రి టాంబోయా కీర్తివద్ద ఒక పెద్ద సభలో ప్రసంగిస్తూ తెలియజేశారు. కీన్యాలో పుంటున్న ఆసియన్లు పొగరుబోతుతనంగా వ్యవహరిస్తున్నారనీ. సాధారణ ఆఫ్రికన్లను అసహ్యించుకుంటూ, ఆఫ్రికా నాయకులతో మాత్రం స్నేహం నెరపడానికి ఉబలాటం చూపుతున్నారని ఆయన విమర్శించారు.

"వారి ప్రవర్తన తెలివిమాలినదిగావుంది"అని ఆయన అన్నాడు. వారు తమ వైఖరిని మార్చుకొని భారతీయ నిర్మాణ కర్తవ్యంలో ఆఫ్రికన్లకు సహాయపడాలి" అని హెచ్చరించారు.

"ఇంకా ఎక్కువగా ఆసియన్లు బహిరంగ సభలకు హాజరయి ఆఫ్రికా నాయకులు ఏమి చెబుతున్నారో వింటారని ఆశిస్తున్నాను" అని అన్నాడు.

సరిహద్దులో సాయుధ పాకిస్తానీల అరెస్టు

జమ్మూ, అక్టోబరు 26

పూంచ్‌కి ఉత్తరంగా నౌషాగు మైళ్ళ దూరంలో భారత సరిహద్దు గస్తీదళాలు అక్టోబరు 23 వ తేదీన సాయుధులయిన పాకిస్తానీ పౌరులు తొమ్మిది మందిని అరెస్టు చేశాయి.

వీరిని అరెస్టు చేసినచోటు, సరిహద్దుకు భారత భూభాగంవేపు ఒకటిన్నర మైలు దూరంలోవుంది.

రాజమండ్రిలో కలరా

రాజమండ్రి, అక్టోబరు 23

గత ఆగస్టు 24 వ తేదీనుండి అక్టోబరు 17 వ తేదీవరకూ 89 కలరా కేసులు వచ్చినట్లు, అందులో 17 మంది చనిపోయినట్లు, స్థానిక ఆరోగ్యశాఖవారిచేత్లు తెలియచేస్తున్నారు. ఇందులో 43 కేసులు